జిమ్మిక్కైతు

స్థానకుడు : వెల్లూరు వేంకటరామానాయుడు

ఇల్లు షాపు రూములు అమ్మబడును

వెల్లూరు ఉప్మాన్ పాపాత్ పేట శిఖరం
ఎదురుగా డోర్ నెం 4/100లో 14 అంకణముల
కట్టుబడిగల ఇల్లు రెండు షాపురూములు
అమ్మబడును. వివరాలకు

ఆషా ఎలక్ట్రానిక్స్

సుబేదారుపేట – వెల్లూరు

నికరంగామిగిలినవారి సంఖ్యఇరవైరెండే

అసమ్మతిహతమైపోతుందా?

రాష్ట్ర రాజకీయాంపై పెనుతు ఫానేలై ఏరుకుకు పడిన అసమ్మతి వ్రవాహనం, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి రాజకీయ చాణక్యం వల్ల పిల్ల గాలివాలై మారిపోయింది. పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే జనార్దనరెడ్డి ప్రభుత్వంపై రణభేరి మ్రోగించిన ధ్వార్ వైఎస్ రాజశేఖరరెడ్డి తను చేసిన తప్పులకు తానే బలైపోయాడు.

ఆనాటి పరిస్థితుం తీవ్రత చూస్తే ముఖ్యమంత్రి పదవికి ఎసరు పెట్టినట్లే కన్పడింది. శాసన సభ్యులు ఒక వ్రవాహం వలె రాజశేఖర రెడ్డి ఇంటికి తరలి వచ్చేవారు. అయితే ఆ ఉత్సాహంలో, జనార్దనరెడ్డిని రోజంతా లెక్కలో దింతేయ గలమన్న అతి విశ్వాసంతో తెన్నారెడ్డి ఇంటికి వెళ్ళి భాయి, భాయి అని, వ్రజల దృష్టిలో పలుచనైపోయాడు. ఈ ఫలం చూసిన జనార్దన రెడ్డి సైతం కంతెలును కొని పారపట్లు వరిదిద్దు కోవడం వ్రారంభించడంలో అసమ్మతి తగ్గుముఖం పట్టింది.

(రాజధాని రాజకీయం)

మంత్రివర్గ విస్తరణ, కార్పొ రేషన్, పదవుల పంపకం ద్వారా ముఖ్యమంత్రి పలువురు ఎమ్మెల్యేలను తమవైపుకు రాబట్టుకున్నాడు. ఎమ్మెల్యేం పసిపాటా చేయడంలో వ్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారిలోని అసంతృప్తిని తగ్గించాడు.

ఈ వరిణామల వలితంగా రాజశేఖర్ రెడ్డి ఇంటి ముందు సందడి తగ్గి పోయింది. వ్రధాని శ్రీపి.వి నరసింహారావు సైతం ఆయన్ను కొంతకాలం ఓపిక వట్టమని ఆదేశించడంతో, కాళ్ళకు బంధాలు పడిపోయాయి. ఈ వరిస్థితులు చూసిన ఎమ్మెలేలు ఒక్కొక్కరుగా జారు కోవడం మొదలు పెట్టారు. ముఖ్యమంత్రి తో పేచి పెట్టుకొని శాసన సభ్యులు ఎల్ల కాలం రాజకీయం చేయలేరు కదా? రాజశేఖర రెడ్డి తోపుంటే పోరాటం తప్ప

కొరు 8 పేజీలో →

జనార్దనరెడ్డి సెబాసన్పించుకున్నాడు!

తన కుమారుడికి ఇచ్చిన మైనింగ్ లీజు రద్దు చేయడం ద్వారా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి వ్రత్యుర్థి వర్గం నోళ్ళు మూయించేశాడు. తేతికి వచ్చిన విలువైన ఆస్తిని వదులుకోవడంలో శ్రీ జనార్దన రెడ్డి చూపిన ఔదార్యం వ్రశంసనీయమైనది. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా తమపై వచ్చిన ఆరోపణల విషయంలో ఇంత ఉదారంగా వ్యవహరించలేదు. ఈ లీజు రద్దు వ్రజలలో ఆయన వ్రతిష్ఠ పెంచింది.

రాజకీయంగా కూడా ఈ నిర్ణయం వల్ల జనార్దన రెడ్డికి పలు వ్రయోజనాలు నెరవేరుతున్నాయి. ఈ అంశాన్ని వ్రధానంగా తీసుకొని రేపు 17వతేది జరుగ బోవు సి.ఎల్.పి. సమావేశంలో పెద్ద ఎత్తున దాడిజరపాలని అసమ్మతీయులు వేసుకున్న పథకం భగ్నమై పోయింది. అవితీతికి పాల్పడిన కారణంగా ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని అసమ్మతీయులు డిమాండ్ చేయ నంకల్పించారు. అందుకోసమే రిట్విజిషన్ కూడా ఇచ్చారు. ఇప్పుడు వారు సి.యం.పై దాడికి మరొక పట్టకట్ట వెతుక్కోవలసి వుంటుంది.

లీజు రద్దు నిర్ణయం వల్ల అసెంబ్లీలో వ్రతివక్షాలకు గొంతువించు కొని ఆరితే అవకాశం లేకుండా పోయింది. గతంలో తాము అధికారంలో వున్నప్పుడు వచ్చిన నాచారం ఆశ్రమం, రామక్రిష్ణ స్టూడియోస్ వ్లం దుర్ఘటన వంటి ఆరోపణలో ఎన్.టి రామారావు చాలామొండిగా వ్యవహరించాడు. సైకోర్టు అభిశంసించినా తన నిర్ణయాలు మార్చుకోలేదు. ఇప్పుడు జనార్దన రెడ్డి తీసుకున్న నిర్ణయంతో గొంతులో వచ్చి వెక్కాయలాగా మారింది. అవితీపై మాట్లాడే నైతిక హక్కుఎారు కోల్పోయేట్లు చేశాడు ముఖ్యమంత్రి.

పివిలోక్‌సభఎన్నిక చివరికేవోతుందో?

వ్యవహారమంటే లోక్ సభకు ఎన్నిక కావాలన్న వ్రధాని శ్రీ పి.వి. నరసింహారావు నిర్ణయం రాష్ట్ర మురాజకీయాల కందిరీగల తుట్టెను కదిపింది. దేశంలోని పలువ్రాంతాల నుంచి అభ్యంతరాలు అందుతున్నప్పటికీ, ఆంధ్రనుంచి పోటీచేయడమే సముచితమని వ్రధాని భావించారు. అయితే ఇదిముఖ్యమంత్రి, అటు ధ్వార్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి లిదుపుగా ఈ పోటీని తమ వ్రతిష్ట గతవ్రతిష్టగా భావించడంతో ఇదొక పెద్ద రాజకీయ వివాదంగా తయారౌతుంది. ఇరువక్షాలూ దీన్ని తమకనుకూలంగా మల్చుకోవ డానికి తాపత్రయ వడుతున్నారు.

ఆంధ్రనుంచి పోటీ అనగానే, శ్రీపి.వి స్వంత నియోజక వర్గంపై అందరి దృష్టి మళ్ళింది. అయితే ఆ స్థానంలోని ఎమ్పీ, కేంద్రమంత్రివర్గంలో వుండడంతో ఆయన మరొక సీటు ఎన్నికావలసి వస్తుంది. వ్రక్కన వున్న వరంగల్ లో పోటీ చేయడం సముచితమని కొంతకాలం భావించారు. ఇక్కడ పి.వి కి వ్రత్యర్థిని పెట్టకూడదని తెలుగుదేశం వార్టీ కూడా నిర్ణయించింది. ఈ దశలో, విజయభాస్కరరెడ్డి తోక్యం తేమ్కొని వ్రధానిని నంద్యాలలో పోటీ చేయమని ఆహ్వానించారు. ఈ వ్రతివాదనకు ముఖ్యమంత్రి మద్దతు వుంది. వ్రధాని నంద్యాలలో పోటీ చేస్తే, ధ్వార్ వై.ఎస్ రాజశేఖరరెడ్డి కడప నుంచి నిలవాల్సిన వరిస్థితి ఏర్వడుతుంది. ఆ రూవంలో ఆయన్ను రాష్ట్ర రాజకీయాలకు దూరం చేయవచ్చని భావించారు.

ఈ వన్నాగం వసిగట్టిన మరుక్షణం రాజశేఖరరెడ్డి తన తమ్ముడు వివేకానందరెడ్డి చేత పులివెందల ఆసెంబ్లీ స్థానానికి రాజీనామా చేయించారు. ఖాళీగనున్న కడపనుంచి వ్రధాని పోటీచేయాలన్న తన పాత డిమాండును పునరుద్ఘాటించాడు. కడపలో అయితే ఎన్నిక ఏకగ్రీవం అవుతుందని హామి ఇచ్చాడు. ఇది ముఖ్యమంత్రిని ఇరకాటంలో వెట్టింది. కడప, రాజకీయ కుట్రలకు, హింసాత్మక ధోరణులకు వ్రతీక కాబట్టి, వ్రధాని వదవిలో వుండేవారు. అక్కడ పోటీచేయడం మర్యాదగా వుండదని ముఖ్యమంత్రి వర్గీయులు మొదటి నుంచి వాదిస్తుండేవారు. ఆయితే తమంత తాముగా ఆయన్ను నంద్యాలకు వీలవడంలో, రాజకీయహింసకు నంద్యాలకూడా పేరు వడివుండడంతో, ఇప్పుడు కడపకు అధ్యంతరం చూవడానికి ముఖ్యమంత్రి కారణాలు వెదుక్కోవసి వస్తున్నది. వ్రధాని రాజశేఖరరెడ్డి మాటలు విని కడవలో పోటీకి నమ్మశక్యే రాజశేఖర రెడ్డి వేరుగా రాష్ట్ర రాజకీయాలోకి దూరిపోతాడు. అది జనార్దన రెడ్డికి వ్యక్తిగతంగా క్షేమం కాదు. అందువల్ల అయన పి.వి చేత ఇతర స్థానంలో పోటీ చేయించడానికే వ్రయత్నిస్తున్నాడు.

రాజశేఖరరెడ్డి అంతకంటే గట్టిగా పి.వి పై వత్తిడి తెస్తున్నాడు. ఈవారంలో కూడా ఆయన ఈ విషయమై వ్రధానిని రెండు పార్టు కలిశాడు. వ్రధాని కడవలో పోటీ చేసినా, చేయక పోయినా తాను మాత్రం పులివెందల నుంచి శాసన సభకు నిలబడానని చెవ్పున్నాడు రాజశేఖర రెడ్డి. శ్రీ పి.వి నంద్యాలను ఎంపిక చేసుకున్నవ్పటికీ, వై.ఎస్.కు శాసన సభకు టిక్కెట్ ఇవ్వకుండా నిరోధించే వ్రయత్నంలో సహకరిస్తారని భావించలేము. తెలుగుదేశం పోటీ పెట్టే వక్షంలో రాజశేఖర రెడ్డి వ్యతిరేకత ఆయన కంత క్షేమకరం కాదు. ఈ ఇద్దరు నాయకుల మధ్య పి.వి వలిగిపోతున్నాడు. ఆయన చివరి నిర్ణయం ఏమౌతుందో వ్రధానికి తెలిపోతుంది.

విజయ భాస్కర రెడ్డి, రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రికి తమఫ్రాయ సహకారాలు అందజేస్తున్నారు.

దేశవిదేశాల్లో
వెల్లూరుకు వన్నెతెచ్చిన

జమీన్‌రైతు

వ్రజోత్సవం జరుపుకున్నందుకు
మా హార్దిక శుభాకాంక్షలు

న్యూమంజుహోటల్ ఎ.సి

వెజిటేరియన్ మరియు నాన్‌వెజిటేరియన్
రాధా థియేటర్ ఎదురుగా – వెల్లూరు
వెల్లూరుకు చికెన్ బిరియాని, బిచెన్ ప్రై రుచి చూపించిన
మంజు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నడుపబడుచున్నది.

వెయ్యేండ్లు నడవాలి!

వజ్రోత్సవ సంచిక చాలా ఆనంద దాయకం. ఆనాటి కార్యక్రమంలో జమీన్ రైతు తోటి జమీన్‌దారీ రైతుల పోరాటం తోటి పెనవేసుకుని వున్న ఆచార్య రంగా గారు (వెయ్యేండ్లు వర్ధిల్లుగాక) వద్ది వ్యయంగా పాల్గొనడం చాలా విశేషం నెల్లూరీయులలో ఇప్పుడు పెద్ద పితామహులైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు వుండి దీవెనలందించడం ఇంకొక విశేషం. నేను "Rural Unrest" అనే పుస్తకంలో జమీన్‌రైతు గురించి వ్రాసినందుకు చాలా సంతోషిస్తున్నాను. ఇంకా వెయ్యేండ్లు పత్రిక తన లక్ష్యాలను ధైర్యంగా ప్రకటిస్తూ, ప్రజాద్రోహులను వారి కృత్యాలను బట్ట బయలు చేసి, వారి ఆటలు సాగనివ్వకుండా నిశిత విమర్శకు గురిచేస్తూ, దేశ భక్తులను, ప్రజాసేవకులను అభినందిస్తూ, ముందుకు పోవాలని ఆశిస్తున్నాను.

—ప్రొఫెసర్ కె. శేషాద్రి
హైదరాబాదు.

ఆనందం

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు పత్రికా రంగంలో జమీన్‌రైతుకు ఒక ప్రత్యేక స్థానముంది. ఆంధ్ర పత్రిక, కృష్ణాపత్రికల తర్వాత జమీన్‌రైతు వజ్రోత్సవ స్థాయికి చేరినందుకు నాలాంటి పాఠకులకు ఆనందంగా వుంది.

వి.ప్రసాదరావు, గూడూరు.

ప్లాటినంజూబిలీ

వజ్రోత్సవం పత్రిక స్థాయికి తగినట్లే ఎంతో వైభవంగా జరిగింది. జమీన్‌రైతు ప్లాటినం జూబిలీ, శత వత్సరోత్సవం కూడా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంస్థలోని ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను.

పి. ఉమామహేశ్వరరావు
రీజనల్ మేనేజరు, ఆంధ్రాబ్యాంక్

సందేశాలు

మహత్తర సంఘటన

"జమీన్‌రైతు" పత్రిక జీవితంలో వజ్రోత్సవాలకు భారత రాష్ట్రపతి రాక ఒక మహత్తర, మహోజ్వల సంఘటన. మీ వజ్రోత్సవ వేడుకల విజయానికి నా శుభాకాంక్షలు.

...వేణుంబాక వీరరాఘవ రెడ్డి
తాళ్లపూడి

సంతోషదాయకం

జమీన్‌రైతు వజ్రోత్సవాల సందర్భంగా భారత రాష్ట్రపతి విచ్చేస్తున్నందుకు సంతోషం. మీ కార్యక్రమం దిగ్విజయం కావాలని ఆశిస్తున్నాను.

...పి. కోదండరామి రెడ్డి
బుచ్చిరెడ్డిపాళెం

విశేష ఆదరణ పొందింది

జమీన్‌రైతు వజ్రోత్సవం జరుపుకో బోతున్నదని తెలిసి ఆనందిస్తున్నాను. జమీన్‌రైతు భారతదేశమంతట్లోనే గాక దేశదేశాలలో ఉంటున్న నెల్లూరీయులలో కూడా ఎంతో ఆదరణను పొందింది. నిరాఘాటంగా ఇంత సుదీర్ఘ కాలం తన కీర్తి పతాకను ఎగుర వేసిన జమీన్‌రైతు నెల్లూరీయులందరికీ గర్వకారణం.

...యస్. రాధాకృష్ణారెడ్డి
హైదరాబాదు

శుభాకాంక్షలు

జమీన్‌రైతు అరవై సంవత్సరాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవం జరుపుకొంటున్న శుభసందర్భంలో నా మీకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. నాఅభిమాన జమీన్‌రైతు వజ్రోత్సవంలో భారత రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ వంటి తదితర ప్రముఖులు పాల్గొనుట చాలా గర్వకారణం.

...రావి మోహన్ చౌదరి
నెల్లూరు

అత్యున్నత ప్రమాణాలు

నిష్పాక్షిక పరిశీలన, నిర్మొహమాటమైన వాఖ్యలు.

కొరవ 6 పేజిలో

పినాకినీ తీరం

భలే భలే మంచిపని!

ముఖ్యమంత్రి శ్రీ జనార్దన రెడ్డి భలే మంచిపని చేశాడు, ఉత్త భలే కాదు; భలే భలే మంచి అనాలి. ఎటువంటి పరిస్థితులలోనైనా చేసి వుండవచ్చు. కారణం ఏమైనా కావచ్చు. చేసిన పని మంచి పని; ప్రతిష్టకు పోకుండా పలువురు ప్రశంసించే ప్రమాదోదీమంతామని అన్నారు. తప్పులు పొరపాట్లు, ప్రలోభాలు, ప్రభావాలకు లోనై చేయగూడని పని చేయడం మానవ సహజ బలహీనత. దాన్ని సరిదిద్దు కోవడం, ధీమంతుని లక్షణం. శ్రీ జనార్ద రెడ్డి ఇప్పుడు అటువంటి ధీమంతుడు అనిపించు కున్నాడు. దీనితో దోషం పరిహారం అయిపోతుంది.

చీమకుర్తి వద్ద 60 ఎకరాల విలువైన గ్రానైట్‌గనులు వుండే ప్రదేశాన్ని తన కుమారుడు, తమవారైన మరో ముగ్గురుకి లీజుకి ఇచ్చాడట. అది బహిరంగగా తెలుగుదేశం వారికి, అంతరంగికంగా అసమ్మతీయులకు లడ్డు లాంటి సమస్యగా దొరికింది. శాసన సభలో దానిపై రచ్చచేసి వదిలారు; ఆసమస్య పరిశీలనకు సభా సంఘాన్ని నియమింప జేసుకున్నారు. ప్రతిపక్షీయులు రచ్చ చేయడమే కాదు, ప్రజలలో కూడా హఠాత్తుగా వ్యతిరేక భావం కల్గించింది. వచ్చిన పేరు రానే వచ్చిందని జనార్దన రెడ్డి గారు ఊరకుండి పోయి వుండవచ్చు; కాని ఆనాలుగు లీజులను రద్దు చేస్తునట్లు శాసన సభలో ప్రకటించాడు; చేతులకు ఏమైనా మలినమై వుంటే దీనితో అది శుభ్రమై పోయింది. 'ఛీ నాలైన మూర్ఖుడు ఈ పని చేయలేడు; ధైర్యం గల వివేకికే ఇది సాధ్యం!

తెలుగుదేశీయులకే కాదు ఎవరికైనా ఇటువంటి విషయాల్లో హక్కు వుంది. పవిత్రులెవరు పరమ పవిత్రులెవరు వన మామాఅల్లుళ్ళకు ఇటువంటి విషయాలు ప్రశ్నించి చూపడానికి నైతికంగా కించిత్ అయినా హక్కు వున్నదంటారా? గ్రానైట్‌కు సంబంధించి గూడా తెలుగు దేశం ప్రభుత్వం పవిత్రత ఏమీ కాకపోవడం గమనించ దగిన అంశం. మొన్న చీమకుర్తి గ్రానైట్ గనుల ప్రదేశాన్ని సందర్శించిన శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు ఒక క్రొత్త విషయం వెల్లడించాడు. తమ ప్రభుత్వం 1989 లో ఒకవ్యక్తికి 10 ఎకరాలు కాలోలు లీజుకి ఇవ్వడానికి గనుల శాఖకు అనుమతి ఇచ్చిందట. అనుమతి ఇవ్వడం అంటే లీజుకు ఇవ్వటమే కదా! చీమకుర్తి గ్రానైట్‌కు అంతర్జాతీయంగా అత్యంత విలువ వుందని వీరికి అప్పుడు తెలియదా? అక్కడ అన్ని కోట్ల గుప్త నిధి నిక్షిప్తమై వున్నదని ఎరుగరా? గ్లోబల్ టెండర్లు పిలవాలనే విశాలమైన ఆలోచన ఆరోజు కలుగలేదా? తప్పు అనేది ఎవరు చేసినా తప్పే! రాజకీయాలు కాబట్టి వీరు చేస్తే వారు అహాయిత్యం చేస్తారు; వారు చేస్తే వీరు అల్లరి గావిస్తారు. ప్రజలు ఎన్నికలు వచ్చే వరకు మూగప్రేక్షకులు అంతే!

ఎన్నికల బరువు బాధ్యతలు తీరిపోయాయి; రాజకీయ పెను తుఫానులు అనేవి తేలిపోయాయి; కాని ఆయన దురదృష్టం ఏమోకాని ఎప్పటి

కొరవ 6 పేజిలో

తీరప్రాంతానికి చెప్పలేనిమేలుచేసే

ముత్తుకూరుచేపలకాలేజి

వ్యవసాయ మంత్రిగా జనార్దన రెడ్డి చేసిన వాగ్దానం షురొకటి ఆచరణకు వచ్చింది. వెంకటగిరిలో నిమ్మ పరిశోధనా కేంద్రం,అమలైన ఆయన వాగ్దానాలలో మొదటిది. ముత్తుకూరు సమీపంలోని ఈపూరు ఇసుక పొలాలలో శంకుస్థాపన జరిగిన చేపల కాలేజి ఈవరుసలో రెండవది.

వ్యవసాయ మంత్రిగా ముత్తుకూరు వచ్చినప్పుడు జనార్దన రెడ్డి ఈ కాలేజి విషయం ప్రస్తావించాడు. అప్పట్లోనే ఫైలు కదిలించాడు. దీనిపై అభ్యుదయ రైతు శ్రీ సామంతు గోపాలరెడ్డి 10 లక్షలు విరాళమిస్తానని ఆరోజే ప్రకటించాడు.

ఈ ప్రతిపాదన సైల్ఫ రూపంలో నడిచి, నడిచి ఇన్నాళ్లకు మంజూరుకు నోచుకున్నది. 30 తేది ఉదయం ముఖ్యమంత్రి హస్తాం మీదుగా శంకుస్థాపన జరుపుకున్నది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం అధ్వర్యంలో నడిచే ఈ

జనార్దనరెడ్డి ఇచ్చినమాట నిలబెట్టుకున్నాడు

మత్స్య పరిశోధనా కళాశాల రాష్ట్రంలోనే మొదటిది. తమిళనాడు, కేరళ, కర్నాటకలలో ఇటువంటి కాలేజిలున్నాయి. ఈ కళాశాలలో చదువు చెప్పడంతోపాటు, విద్యార్థులకు చేపలు, రొయ్యల పెంపకంలో శాస్త్రీయ పరమైన శిక్షణ ఇస్తారు. ఇందుకోసం 150 ఎకరాల స్థలం సేకరిస్తున్నారు. రొయ్యల పెంపకం చేపట్టేందుకు గోపాలపురం గ్రామంలో 40 హెక్టార్ల భూమి కేటాయించారు. మొదటి 4 సంవత్సరాల పరిమితి కల్గిన 'బాచ్‌లర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్' కోర్సు ప్రారంభమౌతుంది. తర్వాత పిజి కోర్సులూ మొదలు పెడతారు. మొత్తం అభ్యర్థుల సంఖ్య 120. ఏడాదికి 30 మందికి మాత్రమే సీటు దొరుకుతుంది. 4 కోట్ల 82 లక్షల రూపాయల నిధులు కాలేజికి మంజూరైనాయి.

నెల్లూరు తీరప్రాంతం రైతులకు వరప్రసాదం వంటి సంస్థ ఇది. ఇటీవలి కాలంలో నెల్లూరు జిల్లాలో చేపలు, రొయ్యల పెంపకం ఎంత విస్తృతంగా జరుగు తుండేదీ చూస్తూనే వున్నాం. వేలాది ఎకరాల తీరప్రాంతం, చవిటి భూములు, ఉప్పునేలలు బంగారు పండే క్షేత్రాలుగా రూపు దిద్దుకుంటున్నాయి. ఎందరో రైతులు, పెద్ద పెద్ద వ్యాపార వంస్థలు ఈ రంగంలో కాలుపెడుతున్నారు. వారందరికీ ఈ కాలేజి ఉత్తమ ప్రయోగశాలగా ఉపకరించే అవకాశం వుంది. సుక్షితులైన సాంకేతిక

కొరవ 6 పేజిలో


CROWN-TV
With Technical assistance from NEC Japan
CARRINA
ఆథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్
ఫోన్: 5428
ట్రంక్ రోడ్, నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

పొదలకూరు రోడ్, (వాటర్ ట్యాంక్ దగ్గర) నెల్లూరు - 4.

నెల్లూరు ప[illegible] కేంద్రాలయమునకు సుమారు 1 1/2 [illegible]లో కల్లూరు పల్లికి పోవు దారిలో ఆం.ప్ర. హౌసింగ్ బోర్డు వారిచే 200 ఎకరాలలో అన్ని వర్గముల వారికి 2500 గృహముల నిర్మాణము చేపట్టి ఇళ్ళు లేని వారికి వాయిదాల పద్ధతిలో కేటాయించుటకు ప్రభుత్వము సంకల్పించినది.

పై కాలనీలో విద్యుత్ సౌకర్యము మరియు మున్సిపాలిటి వారి రక్షిత మంచి నీటి సరఫరా సదుపాయములు కల్పించబడు చున్నవి. ఈ కాలనీలోని ఎల్.ఐ.జి గృహములు వాయిదాల పద్ధతిలో కోరుచున్న వారికి మొదట వచ్చిన వారికి మొదట ఇచ్చే పద్ధతిపై గృహములు కేటాయించుట జరుగును.

అల్పాదాయ గృహములు 'ఎల్.ఐ.జి' వాయిదా పద్ధతిపై కావలసిన వారు ఇతర వివరములకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

రీజినల్ హౌసింగ్ ఇంజనీరు
పొదలకూరురోడ్, నెల్లూరు - 4.

జమీన్‌రైతు

అడుసు త్రొక్కనేల?

రాజకీయవాదికి అత్యంత ప్రధానమైనది - ప్రజలలో విశ్వాసం, ఆదరణ. అందులోనూ, పదవిలో వున్న వ్యక్తి ప్రతి క్షణం తన ప్రజాజీవితం పవిత్రంగా వుందని నిరూపించు కోవలసి వుంటుంది. అవినీతికి పాల్పడక పోవడమే కాదు, అవినీతికి పాల్పడడం లేదని ప్రజలకు రుజువు చూపించాల్సి వుంటుంది.

గత రెండు వారాలనుంచి రాష్ట్ర శాసన సభలో ముఖ్య మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి, అసమ్మతి నాయకుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వంపై వరుసగా వస్తున్న అవినీతి ఆరోపణలు చూస్తుంటే, ఆందోళన కల్గుతున్నది. శాసన సభలో మరే ప్రజా సమస్యా ప్రస్తావనకు రావడం లేదు; ఏ బిల్లుపైనా చర్చ జరగడం లేదు. బడ్జెట్ సమావేశాలని పేరే తప్ప, ఆ ప్రసక్తే విన్పించడం లేదు. అవినీతి ఆరోపణలు చేయడం, దర్యాప్తు కోరడం, రచ్చలు రావిళ్ల జరగడం, మొదట మొదట ప్రభుత్వం తమ తప్పేమీ లేదు కాబట్టి దర్యాప్తు అవసరం లేదని దబాయించినా చివరకు పత్రికలకు లొంగి అంగీకరించడం - ఇదే తంతు శాసన సభలో ! ఒక ఆరోపణపై చర్చ, రచ్చ ముగియగానే మరొకటి తాజాగా పుడుతున్నది. ఈ ఆరోపణల తీవ్రత సైతం ఆందోళన కల్గించేట్లు వుంది. సింగరేణి కాలరీస్‌లో నిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన ఆరోపణ, బోఫోర్సు స్కాం మొత్తం కంటే పెద్దదిగా వుంది.

వ్యక్తిగత ఆరోపణలకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి, అసమ్మతి నాయకుడు శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి లిద్దరూ హుందాగానే ప్రవర్తించారు. తన కుమారుడికి గ్రానైట్ గనుల లీజుక్విడంలో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణకు సంబంధించి శాసన సభా సంఘం దర్యాప్తుకు అంగీకరించిన ముఖ్యమంత్రి, చివరకు ఆ లీజునే రద్దు చేయడానికి ఒప్పుకున్నాడు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత ఉదారంగా వ్యవహరించ లేదు. అయితే పదవిలో వుండగా తన కుటుంబ సభ్యులకు చేసే ప్రతి ఉపకారం విమర్శలకు, అపోహలకు దారితీసే ప్రమాదం వుందన్న వాస్తవం మొదటనే గుర్తించి వుంటే, ఇట్లా అడుసు తొక్కి, కాళ్లు కడుక్కోవలసిన అవసరం ఏర్పడేది కాదు. మొదట తప్పు చేసినా, దాన్ని పెద్దమనస్సుతో సరిదిద్దుకున్న ముఖ్యమంత్రి అభినందనీయుడు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సైతం బరైటీస్ గనులపై ఏర్పడిన దర్యాప్తు సంఘం పరిధిలోకి తాను రాజకీయాలలోకి రాకముందు, తర్వాత తనకు వున్న ఆస్తులపై విచారణజరిపే అంశాన్ని కూడా చేర్చమని, దర్యాప్తు సంఘంలో ప్రతిపక్ష సభ్యులనే అధికంగా నియమించమని కోరి, తన ప్రతిష్ఠను పెంచుకున్నాడు. రాజకీయాలలో ఇంతటి ఆత్మ విశ్వాసం, నిజాయతీ నిరూపణకు ధైర్యం కల్గినవారు చాలాచాలా అరుదు.

అవినీతి ఆరోపణలు చేయడం, వాటిపై చర్చ జరపడం శాసన సభ్యుల హక్కే గాని, శాసన సభా సమావేశాల సమయం పూర్తిగా దానికే అంకితం కావడం మాత్రం సముచితం కాదు. ప్రజా ప్రతినిధులు చర్చ జరపవలసిన ప్రజల సమస్యలు ఎన్నో వున్నాయి. శాసన సభ సమయంలో నిర్ణీత వ్యవధి మాత్రం అవినీతి ఆరోపణలకు కేటాయించుకుని, తక్కిన సమయాన్ని ప్రజల కోసం వాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ప్రభుత్వనేతలు సైతం నిత్యపరిపాలనా వ్యవహారాలలో అవినీతికి, బంధుప్రీతికి తగినన్ని పరిమితులు విధించు కోవలసిన అవసరం వుంది. రాజకీయ పార్టీల నిర్వహణకు, పదవి కాపాడు కోవడానికి డబ్బు అవసరమన్నది నగ్నసత్యం. ఎవరో ఒకరికి ఏదో ఒక మేలు చేయనిదే ఆనిధులు సమకూరవు. సమకాలీన రాజకీయ పోకడలు తెలిసిన వారెవరైనా ఈ వాస్తవాన్ని అంగీకరించక తప్పదు. కాని పార్టీ నిధుల సేకరణ పరిమితి దాటి దోపిడీగా మారడం, ఆ పేరుతో ఖజానాకు చిల్లిపొడిచే పనులు చేయడం, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చేయడం మాత్రం సహించలేము.

జమీన్‌రైతు

12 - 9 - 1941

- 10 పేజీలు - అణా

జూబిలీ ఆస్పత్రి

నెల్లూరు మునిసిపల్ పాలిటిక్స్‌లో వివాదాస్పదంగా అడ్డు తగులుతూ వుండిన విక్టోరియా జూబిలీ ఆసుపత్రిని మునిసిపాలిటీ వారు మద్రాసు గవర్నమెంట్‌కు సమర్పించుకున్నారు.

కస్తూరిదేవీ అగ్రహారం

కాశికాం అగ్రహారానికి తూర్పు కొత్తగా ఇండ్లు కట్టిన ప్రదేశానికి ఏం పేరు పెడదామా అనే మీమాంస వచ్చింది. కాశికాం అగ్రహారపు తునకనీ, రామరెడ్డి పేటనీ, సుబ్బారెడ్డి విహారమనీ, సలాంసాహెబ్ మసీదనీ, ఏమేమోనామకరణాలు ప్రసాజల్సులో వుండినవి. మొన్నటి మున్సిపల్ కౌన్సిల్‌లో కస్తూరిదేవీ అగ్రహారమని నామకరణం చేశారని విని సంతోషించాము. మునిసిపాలిటీ వారి ఔచిత్యానికి వందనాలు.

ఆ ప్రదేశంలో కస్తూరిదేవీ విద్యాలయానికి తీసిన 1500 అంకణాల జాగావుంది. మహాత్ముని పవిత్ర హస్తంతో అక్కడ శంఖు స్థాపన కూడా చేయబడింది. అదీగాక ప్రక్క పాగతోటకు గాంధీచౌక్ అనే నామకరణం చేయబడి గూడా వుంది. కావున ఈ ప్రదేశానికి కస్తూరిదేవీ అగ్రహారమని నిర్ణయించడం సముచితమనే మా అభిప్రాయం.

4వేలకు కొన్న ఈ స్థలంనేడు [illegible] రూపాయల విలువ జేస్తున్నది. కమిటీవారు ఏమీలలో[illegible] ముక్కుమూసుకొని కూర్చొనున్నారు.

సైదాపురం వద్ద అల్యూమినియం

నెల్లూరు జిల్లా సైదాపురం గ్రామములో క్రొత్తగా అల్యూమినియం (Kaynite) గని కనుపడింది. భూశాస్త్రజ్ఞులు పరిశోధనలు జరిపి మంచిరకముక్యానైట్ ఓర్ ఇందువున్నదని అభిప్రాయమిచ్చిరి. పాకనాటి లక్ష్మీనరసా రెడ్డిగారు మైనింగు లీజుతీసుకొన్నట్లు తెలియుచున్నది

---

50 ఏళ్ళ క్రితం ఈవారం

ఆలీపురం సి క్లాసు ఖైదీల దురవస్థలు

ఆలీపురం జైలులో ప్రస్తుతం సుమారు 750మంది ఖైదీలు గలరు. 100 మాత్రం ఎ క్లాసువారు. మిగతా సీక్లాసు. సీక్లాసువారి పరిస్థితులు దుర్భరం.

భోజనం ఉప్పుడు బియ్యం. పురుగులు, వాసనతో కూడినవి. గడ్డిచేరిన ఆకుకూరలు లేని కొత్త రోగాలను పుట్టించుచున్నవి.

నేలకు సిమెంటులేదు. హాళ్ళలో కొండరాళ్లు ఎగుడు దిగుడు గా అమర్చబడి వున్నవి. జైలు అధికారులిచ్చు పారపట్టలతో ఈనేలపై పరుండుట చాల కష్టం. ఆస్పత్రిలో మందులు కూన్యం. ఆపరేషన్ లకు దుబ్బాసమును లోపిడి త్రుప్పు యింజక్షన్ సూదులు గవర్న మెంటు పెన్షయి. స్వంత ఖర్చుతో వ్రాసి మందులు తెప్పించు కొనుటకు వీలులేదు. జైలు మాన్యువల్ ప్రకారం 5 పౌనులు తగ్గితే గమనించాలి. యిప్పుడు 30 పౌనులు తగ్గినా ఏమీ ప్రత్యేక ఆహారము లేదు.

- బొమ్మారెడ్డి
- మన్నేపల్లి హనుమంతరావు.

పవ్వేరు రైతుల అపచారం

క్రింది గ్రామాల వారినారుపోషణకు వదలిన నీరును పవ్వేటి వారు తూము తాళం పగులగొట్టి తమ భూములకు పారించుకొని వారు వేసుకున్నారు. క్రింది వారు అసలే వారు బ్రతికించుకోలేక బాధపడుతుంటే పవ్వేటివారి ధైర్యం చూచారా?

యుద్ధపురాణం

రష్యన్ రంగములో జర్మన్, రష్యనులభయంకర పోరాటం, జననష్టం, యంత్రనాశనము, రక్తప్రవాహములు కని విని యెరుగనివి, రష్యను ప్రతిఘటనము శత్రువుల నాశ్చర్య పరుచుచున్నది.

రష్యన్ సైనిక వ్యూహములను ఛేదించి, స్మోలెన్స్కును నిర్మూలించిన నాజీల కెదురు తిరిగి రష్యను సైన్యములు పోరాడుచూ, చేయిజారిపోయిన గ్రామములను తిరుగ స్వాధీన పరచుకొను చున్నారు.

రాజకీయవాదులదోపిడీ- యువతరానిదే భాధ్యత

మితిమీరి పోతున్న రాజకీయవాదుల దోపిడీ ప్రభావం సమాజంపై ఎంత వికృతంగా వుండబోయేది గతవారం 'పణుగుడు' శీర్షికలో సవివరంగా వివరించి హెచ్చరించిన ధోరణి అభినందనీయమైనది. రాజకీయాలు క్రమ క్రమంగా అక్రమార్జనకు దగాదా మార్గంగా మారిపోతున్నాయి. ఏ పదవికి ఎన్నికైతే ఏడాదికి ఎంతెంత సంపాదించవచ్చు అన్న ఆలోచనే ప్రతి ఒక్కరికి ! గ్రామ సర్పంచ్ నుంచి ప్రధాన మంత్రి వరకు ప్రతి పదవికి డబ్బు సంపాదనే ప్రమాణం అయిపోయింది.పదవిలో వుండేవారు వారిని ఆశ్రయించి బ్రతికేవారు సమాజ సంపదనంతటినీ తమవశం చేసు కుంటున్నారు.ఒక్క ఏడాది మంత్రిత్వమో, ముఖ్యమంత్రిత్వమో వెలగబెడితే చాలు - ఏడుతరాల పాటు వారి కుటుంబాలు మరే ఆదాయ వనరూలేకుండా దర్జాగా బ్రతికి పోయేంత సంపాదన సమకూరుతున్నది. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు వీరి బలహీనతలు ఆధారంగా చేసుకొని కుబేరులైపోతున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం ప్రైవేటు వ్యక్తుల వశమై పోతున్నది. ఒక్కొక్క ముఖ్యమంత్రి తన స్వార్థం కోసం, తన నాశ్రయించినవారి ప్రయోజనం కోసం చేసే ఉత్తర్వులవలన ప్రభుత్వ ఖజానాకి జరిగే నష్టం ఎంత అన్నది ఎవరైనా పరిశోధించగల్గితే రాజకీయవాదులను ప్రజలు రాళ్లతో కొట్టవలసినంత దారుణ వాస్తవాలు బయటపడుతాయి.

మరొక పదేళ్ళపాటు మన ప్రభుత్వ నేతలు ఇట్లానే దోపిడీ

జనవాణి

కొనసాగిస్తే ఆ తర్వాత ప్రజలకు మిగిలేది బొచ్చెమాత్రమే. ఈ ప్రమాదాన్ని గ్రహించి పాలకుల అవినీతిని అడుగడునా అడ్డగించవలసిన బాధ్యత యువతరంపై వుంది.

కేవలం ప్రతిపక్షాలు అవినీతి నిరోధించగలవనుకోవడం భ్రమ. ప్రభుత్వ అవినీతిలో ప్రతిపక్షాలకూ పాత్రవుంటుంది. వారిద్దరూ దొంగలే.ప్రజల కళ్ళనీళ్ళు తుడవడానికి ఇద్దరూ కలసి కూర్చుని మాట్లాడి ఆ ప్రధానమైన అవినీతి కథలపై అగం చేస్తారు. వాటి మాటున అసలు దోపిడీని కప్పిపెడతారు. ఒక్కొక్క సైలు వివాదం కోసం బేరం కుదుర్చుకునేటప్పుడు, ప్రతిపక్షనేతల వాటా కూడా నిర్ణయించడం మన రాష్ట్రంలో మామూలే! కాంగ్రెస్ మంత్రి ప్రతి ఒక్కరికి తెలుగుదేశం నాయకులతో రహస్య సంబంధాలుంటాయి. ఏఏ విషయాలపై మాట్లాడాలో, ఏది పెద్దదిగా చూపించి దేన్ని తెరమరుగు చేయాలో ముందు గానే మాట్లాడుకునే సాంప్రదాయంవుంది. సభలో అరుపులు, కేకలతో ప్రతిపక్షాలు విరుచుకపడడం చూసి ప్రజలు అబ్బా.ఏరెంత నిర్భయంగా నిజాయితీగా మాట్లాడుతున్నారు. అని అబ్బురపడతారు. కానీ ఆ అరుపుల మధ్య అసలు విషయాల పీకనొక్కే సంగతి ప్రజలకు తెలియదు.

ఈ తెరవెనుక భాగోతాలను, రాజకీయవాదుల దోపిడిని నిర్భయంగా బయటపెట్టి ప్రజలను చైతన్య వంతులను చేసే బాధ్యత యువతరంపై వుంది. అన్ని రంగాలలో ని యువకులు ఈ కృషికి నడుంబిగించాలి.

నెల్లూరు - ఎం. కృష్ణారెడ్డి

నెహ్రూ విగ్రహం దక్షిణం చూడడం బాగాలేదు!

రాష్ట్రపతి నెహ్రూ విగ్రహావిష్కరణ చేయడం సంతోషించ దగ్గ విషయం. అయితే నెహ్రూ విగ్రహం దక్షిణం చూడడం బాగాలేదు. దక్షిణం

కారవ 6 పేజిలో

కూరగాయలమార్కెట్లో తూకాలమోసంఆగదా?

మన ఏ.సి. మర్కెట్ల కూరగాయల మార్కెట్లలో కిలో కి కనీసం 200 గ్రాములైనా తక్కువ తూకంతో జనాన్ని కొల్లగొట్టడం నిత్యం. విచ్చలవిడిగా జరుగుతూనేఉంది. ఈ కూరగాయల్ని తీసుకెళ్ళేందుకు వచ్చిన వారిలో ఈ అన్యాయాన్ని గురించి ఆలోచించే వారుగానీ , పట్టించుకునేవారు గానీ నూటికి ఒకరిద్దరుకూడా లేరు. ఎవరు తొందర వల్లనో, లేక " అనవసరపు" గొడవలెందుకు లెమ్మనో ఎవరికి వారుతక్కెడలోంచి సంచిలో పడినంత వరకు చాలు, అదే మహా ప్రసాదం అనుకుంటున్నారనిపిస్తుంది. స్థలం యిరుకై, మహారద్దీగా ఉండటం మూలంగా , వెంటతొందరగా ఆ వూపిరి సలపని మార్కెట్ నుండి బయట పడితే అంత మేలనుకుంటూ ఉండటంకూడా కూరగాయల వ్యాపారుల దోపిడీకి దోహదకారి అయింది.

చేతిలో పట్టుకునే తక్కెడలో యీ వ్యాపారులు చేసే తూనిక మహామాయదారి తనంగా ఉంటుంది. ఎవరైనా ఏమైనా మాట్లాడబోతే దబాయింపు అదొక చిన్నసైజు గూండా రాజ్యమా అనిపిస్తుంది. ఈ చేతిత్రాసులు సామాన్యుడి పాలిట త్రాసులే అవాలి. అసలే ధరలు మిన్నంటి సామాన్యులు నడిచే అవస్థలకు తోడు ఈ రోజా వారీ దోపిడీ ఒకటి. కూరగాయల

సింహపురి

మార్కెట్లలో ఇలా చేతిలో తూచే విధానాన్ని రద్దు చేయడంకోసం వినియోగదారుల సంఘాలు పోరాడాలి. తూగుబోతు తనం వీడి తూనికలు కొలతలశాఖ మేల్కొని ఈ నిత్యదోపిడీనుంచి సామాన్యుల్ని కాపాడాలి.

తూకం విషయం అడిగితే నోరుపారేసుకునే వారిని నిందించేందుకు జనంకూడా చైతన్యవంతులు కావాలి.

కూరగాయల మార్కెట్లో కూడా యూనియన్లున్నాయి. కానీ వినియోగదారులకే సంఘటిత శక్తి లేదు. అందుకే ఈ నిరంతర దోపిడీ కొనసాగుతోంది.

టౌనులో మూత్రశాలలు

నెల్లూరు టౌనులో జనాభాపెరిగింది. బజార్లలో రోజువారీ రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. కానీ ప్రజాసౌకర్యాలు మాత్రం పెరగడం లేదు. నెల్లూరు టౌనులో ఒకప్పుడు జనావాసయోగ్యంగా ఉంటూ ఉండిన వీధులన్నీ ఇప్పుడు షాపులతో నిండిపోతున్నాయి. ఎటు చూసినా జనం,జనం!

వీటికి తగినన్ని మూత్రశాలలు టౌనులో లేవు. ఉన్నవాటిని మునిసిపాలిటీ వారుసరిగ్గా నిర్వహించడంలేదు.

"సులభ్" తరహామూత్రశాలలు మరిన్ని రావాలి. మన పురపాలక సంఘం మురికి కంపు కొడుతున్న మూత్రశాలల విషయం పట్టించుకోవాలి.

స్వచ్ఛంద సేవా సంస్థలు కూడాముందుకొచ్చి యీవిషయంలో ఆసక్తి చూపాలి.

✻

ధర్మంవిషయంలోరాముడికంటేభరతుడేనిష్ఠాపరుడు

రస హృదయాలను విషయాత్మక వచో వైభవంతో అలరించి ఆలోచింప జేసిన గురు ప్రసాదరావు గారిరెండు ఉపన్యాసాలూ సాహితీ పరులకు నిజంగా రెండు పండుగలే . నెల్లూరీయుల గుండెలలో మల్లెల దండలుగా నిలిచి పోగల ఆ రెండు పండుగలను టౌనుహాలులో వర్ధమాన సమాజం వారు ఈ నెల అయిదు , ఆరు తేదీలలో నిర్వహించారు.

మొదటి పండుగ భరతుని విశిష్ట వ్యక్తిత్వ వివరణ. నెల్లూరీయులకు రామాయణ ప్రశస్తిని వినిపించే శాశ్వత ఏర్పాటు చేసిన రమణీయ రామాయణ కృతి కర్త శ్రీ దుగ్గిశెట్టి వెంకట రమణయ్య గారు ఈ పర్యాయం విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆంధ్ర శాఖాధ్యక్షులు డా॥ నాగెళ్ల గురుప్రసాదరావు గారిని " వాల్మీకి రామాయణము భరతుడు" అనే అంశంపై

మూడుముచ్చటైన సాహిత్య సభలు

ప్రసంగించేందుకు ఆహ్వానించారు. ఈ నెల అయిదవ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు జరిగిన సాహిత్య సభలో శ్రీ రమణయ్య గారి సన్మానం స్వీకరించిన అనంతరం డాక్టర్ నాగళ్ల గురుప్రసాదరావు గారు వాల్మీకి పాత్ర మీదవిశ్లేషణాత్మకమైన . విషయభరితమైన, విజ్ఞాన దాయకమైన ఉపన్యాసం గావించారు. ఆయన ఉపన్యాసం ప్రారంభించిన కొద్ది నిమిషాలకే విద్యుత్ సరఫరాలో అంతరాయం సంభవించింది. మైకు , లైట్లు లేని ఆ సభలో వేదిక మీద అమర్చిన చిన్న క్రొవ్వొత్తి కాంతిలోనే ఆయన ప్రసంగం యావత్తూ జరిగింది. సభకు వచ్చిన వారంతా నాలుగు సిమెంటు బెంచీలలో సర్దుకుని కూర్చున్నారు. ఆ గంభీరమైన వాతావరణంలో ఆలోచనాత్మకమైన అనేక విషయాలను నాగళ్ల గురు ప్రసాదరావు గారు ప్రస్తావించారు. చాలా మంది లాగా రామాయణాన్ని ఒక వేదాంతవాహిని గానూ, శరణాగతి వేదంగానూ గాక , కేవలం ఒక కావ్యంగానే భావించి మాట్లాడుతున్నానని. ఉపన్యాస ప్రారంభంలోనే నాగళ్ల వారు తెలియజేశారు. ఇతరేతర గ్రంథాలనుంచి కాక మొత్తం విషయ వస్తువునూ రామాయణం నుంచే స్వీకరించి ఉదహరించారు. కొందరు ఉపన్యాసకులు తమ పాండితీ ప్రకర్షకు యివ్వబడిన అంశాన్ని ప్రక్కనబెట్టి శాఖా చంక్రమణం చేస్తుంటారు. అప్రస్తుత విషయ విస్తరణలోనూ, స్వంత పైత్యంలో నూ ఉపన్యాసాన్ని

కొరవ 8 పేజీలో

మాకు అత్యంత ఆత్మీయులు

లెక్చరర్ శ్రీ పెళ్ళకూరు రవీంద్రరెడ్డి

డా॥ పెళ్ళకూరు రవీంద్రరెడ్డి

కాబోతున్న శుభతరుణమున వారికి

మా హృదయపూర్వక శుభాభినందనలు

తెలుపుతూ, వారు ఇంకా ఎన్నో ఉన్నత

శిఖరాలను అందుకోవాలని ఆశిస్తూ, ప్రేమతో

బచ్చు సురేష్‌బాబు,

డా.యం. సుబ్బలక్ష్మి

ఉమా నర్సింగ్‌హోమ్

బారకాసు – నెల్లూరు.

మధురభక్తికిపచ్చలతురాయి కూర్చిన తెలుగుకావ్యం

140 పద్యాలలో సంతరించబడిన " గోదాదేవి చరితం ప్రభాతగీతం" అనే ఈ గ్రంథాన్ని రచించినవారు శ్రీ దుగ్గిశెట్టి వేంకటరమణయ్యగారు శ్రీ రంగపట్టణ నివాసులు శ్రీ ప్రేమానందకుమార్ ఆంగ్లంలో రచించిన Goda's garland of devotion మరియు దాని అనుబంధమైన Goda a Lyricdamn అనే గ్రంథం వీరి రచనకు ప్రేరకమైనది. ఈ కావ్యంలో ఎలుచందస్సులు దర్శనమిస్తున్నా అచ్చటచ్చట Poetry of highest kind may exist without metreఅన్నట్లు కొన్ని పట్టుల భావ కవితానుమాలు విరజిమ్మబడ్డాయి. అంతరాత్మలో తరంగితమయ్యే భక్తిభావలహరి కవితాప్రవంతిగా కవి రమణుని వాక్కునుండి తురంగ వించి పద్యతరంగాలుగా వారి లేఖినినుండి ప్రవహించింది. విష్ణుచిత్తుడు పన్నిద్దరాళ్వారులలో మొదటివాడు. అందుకే ఆయనను పెరియాళ్వారు అన్నారు. ఈయన పాండ్యదేశంలోని విల్లిబుత్తూర్ వాసి. ఇతడు వటపత్రశాయిని సేవిస్తూ మాలికాకరణ సేవచేసేవాడు. తులసీ వనమున విష్ణుచిత్తునికి దొరికిన ముద్దులపట్టి గోదాదేవి. ఈమెను ఆండాళ్, చూడికుడుత్తాళ్ అను పేర్లతో వ్యవహరిస్తారు. ఈమె తనతండ్రి పూతోటలో కోసిన పూలను దండకట్టి తాను కొప్పున ధరించి దానిని స్వామికి అర్పించేది. కృష్ణునియందు మధుర భక్తి కలిగి చివరకు ఆయన అర్ధాంగి యైనది.గోదాదేవి తిరుప్పావై, నాచ్చియార్ తిరుమొళి అను ప్రబంధాలు వ్రాసింది. తులసి పరిమళము సహజమైనట్లు ఈమె సహజ భక్తురాలు . ఈమె వ్రాసిన తిరుప్పావు 30 పాశురములు కలది. ధనుర్మాసంలో ఈమె 30 పాశురములను 30 రోజులు పాడి భక్తవివశ యైనది. తిరు అంటే పవిత్రము పావై అంటే వ్రతము. "పూమాలై శూడి కుడుత్తాళ్ పామాలై పాడికుడుత్తాళ్" అవి తాను ముడిచివిడిచిన మాల స్వామికి ఇచ్చింది. తాను నోటపాడినపాట స్వామికి అందించింది. ఇవిరెండు గోదమ్మ ఉచ్ఛిష్టములే. శబరి ఎంగిలితిన్న స్వామికి ఇది అంగీకారమే. అంటే భక్తికి పరాకాష్ట యిదే. తాయారు లందరు స్వామిని తమ సౌందర్యంతో నిద్ర పుచ్చారు. కానీ గోదాదేవి స్వామిని నిద్రనుండి మేల్కొలిపి కర్తవ్యాన్ని ప్రబోధించిన ఆధ్యాత్మిక వైష్ణవ సంప్రదాయంలో గోదాదేవి స్థానం గొప్పది. స్వతంత్రుడైన కృష్ణ పరమాత్మను (రంగనాథుడు) తనకు పతినిగా చేసుకొన్న గోదాదేవి స్వాధీన పతికయేగదా.

ఇక వీరి కావ్యరచన సమీక్షిద్దాం. రమణయ్యగారికి 60 ఏళ్ళునిండినా 20 ఏండ్ల ఉత్సాహంతో ఎన్నోకృతి నిర్మాణాలు చేస్తున్నారు. నీలాకాశంలో విరాజిల్లేధృవతార వీరి ప్రభాతగీతం. కావ్యం ఒక కల్పనా రూపం. భావుకత దానికి ప్రాణం . ఆ ప్రాణానికి ప్రేరణనిచ్చే సౌందర్యవేదానమే ప్రకృతి కవ్యాత్మను కావ్యాత్మతో జోడించే రమ్య రూపిణ ప్రకృతి. అందు సిద్ధహస్తులు రమణయ్య గారు. గోదాదేవి తులసివనంలో జన్మించిన తరి ప్రకృతికాంత పొందిన ఆనందాతిశయానికి హద్దులేదు. " గాలి వీచె చల్లగా , పూలంటివె తెల్లనివై , చిరుగాలులలెరతెరలుగా, చింకమ్మలు కలకలమని, కోయిలలు కుహూకుహూ రవములు" అని కవి ప్రకృతిని భావనాగుణ

గ్రంథసమీక్ష
గోదాదేవి చరితం
ప్రభాత గీతం
రచయిత
దుగ్గిశెట్టి వెంకట రమణయ్య
సమీక్షకుడు
డాక్టర్ ఉడాలి
నరసింహ శాస్త్రి
ప్రతులకు
15/987, వెంకట్రామపురం
నెల్లూరు – 524001
వెల రూ 5/-

గౌరవానికి గీటురాయిగా వర్ణించారు. గోదాదేవి శైశవాన్ని వర్ణిస్తూ "పాలబుగ్గల పసికందు పసిడిమొగ్గ " అనే పద్యంలో అచ్చమైన అచ్చతెనుగు పదాల గుబాళింపులు వెదజల్లబడ్డాయి. కవి వర్ణనాప్రియత్వానికిది నికషోపలం. గోదాదేవి బాల్యదశను వర్ణిస్తూ " జిలిబిలి పలుకులు, కలకల నవ్వులు, బుడిబుడి నడకలు, తడబడుపాటలు " మున్నగు పదప్రయోగాలు ధ్వన్యనుకరణతకలిగి చక్కని దేశీయతను సంతరించుకొన్నవై శైశవ స్వభావానికి రూపచిత్రీకరణ చేసిన విధానం మనోజ్ఞంగా వుంది. ఇక ఈ గ్రంథంలో గోదా మధుర పరాకాష్ఠ నందుకొన్నది. నగుణబ్రహ్మ సాక్షాత్కారానికి ఆలవాలమైన భక్తి గోదాదేవి విరహ ఉపాలంభనంలో చూడవచ్చు. "విరహవ్యధాదావాగ్ని స్మర పీడితయై గోద...... కదయుగ కముజాపు కృష్ణ కౌగిటగూర్పవే " అంటే గోద పరంజ్యోతి పరిష్వంగంకోసం పారవశ్యంలో పలువరిస్తుంది." కృష్ణుని హృదయంబున జొచ్చి వాని హృదయేశ్వరియై యెదుంగ గోరును " అనుటలో భగవద్రతిలో పారవశ్యాన్ని చెందే పరిణత చిత్తపరిపాకం గోదలో ఏర్పడినట్లు తెలుస్తుంది. రతిఛాయలో అది శృంగారంగాకనబడుతుంది." మాధవువుగా ఆనయంబును పొందగోరును కనజీవాత్మ పరమాత్మ కాంక్షించు గతిన్" అనుటవల్ల అఖండ పరమాత్మనుండి ఖండశః అంశతః విడివడిన జీవాత్మలు ఆ

కొరవ 5 పేజీలో

మళ్ళీరచ్చకెక్కిన కండ్లేరు పరిహారం

లోక్‌అదాలత్‌పైదర్యాప్తు

కండ్లేరు మునక భూముల పరిహారం మరొకసారి మీడియాలోకెక్కింది. ఏ దుర్ముహూర్తాన ఈ పరిహారం తతంగం మొదలు పెట్టారో గాని, అదుగడుగునా విఘ్నాలే, అవరోధాలు అంతులేనివే. ఇప్పుడు తాజాగా లోక్ అదాలత్‌పై విచారణకు సైకోర్టు ఆదేశాలు జారీచేసే వుట్లు తెలిసింది. నెల్లూరు,గూడూరులలో సైకోర్టు సిబ్బంది సైట్ల పరిశీలిస్తున్నారు సైకోర్టు న్యాయమూర్తులో ఒకరు దర్యాప్తును న్యాయంగా నిర్వహిస్తున్నారని వార్త.

కండ్లేరు మునక ప్రాంతంలో సేకరించిన్నట్టి భూముల పరిహారంపై వందలాది కేసులు కోర్టులో దాఖలు కావడంతో, రాష్ట్ర సైకోర్టు శాఖాధ్యక్షులు లోక్ అదాలత్‌కు అప్పగించింది. జిల్లా సెషన్ న్యాయాధీశులు, రాజకీయ వాదులు కలయికతో ఏర్పడిన ఈ లోక్ అదాలత్ తెలుగు గంగ రైతాంగంలో చాలా ఉత్సాహాన్ని రేకెత్తించింది. సైసెమ్మో లోక్ అదాలత్ సభ్యులు కూడా ఉత్సాహంగా గ్రామాలు తిరిగి కేసుల పరిష్కారం చేశారు.

ఈ దశలో కొందరు రాజకీయ వాదులు, తెలివైన రైతులు కలిసి ఎప్పుడో నష్ట పరిహారం పొందిన మెట్టభూములను తీరవజాస్తి మాగాణులుగా గుర్తించేసి రెండవసారి నష్టపరిహారం పొందడానికి ప్రయత్నం చేశారు. రెవిన్యూ అధికారులు ఈ ప్రయత్నాన్ని నిరోధించినా, లోక్ అదాలత్ నమ్మితే మాత్రం కనిపించాయి. తీరవజాస్తి రూపంలో రెండవ సారి నష్టపరిహారం ఇవ్వజూపితే అది మరొక దానిమ్మ కుంభకోణం అవుతుందని ఐమీన్‌రైతులో వార్త వ్రాశాము. దీనిని అదారంగా చేసుకొని రైతులు కొందరు సైకోర్టుకు పిటీషన్‌లు పెట్టారు. దానిపై ఇప్పుడు దర్యాప్తు జరుగుతూంది. ఈ ప్రయత్నం సఫలీకృతమై వుంటే, ప్రభుత్వ ఖజానాకు 4 కోట్లు వరకు అదనపు భారు భారం పడేదని అంచనా.

సైకోర్టు దర్యాప్తు జరగడంతో లోక్ అదాలత్ సభ్యులు కొత్త కేసుల పరిష్కారానికి చొరవచూపడానికి వెనుకడుగు వేస్తున్నారు. న్యాయశాఖకు చెందిన ఒక సీనియర్ సభ్యుడు కొందరు పత్రికా వాళ్ళను పిలిపించి ఈ పరిస్థితి రావడానికి కాంగ్రెస్ రాజకీయాలే కారణమని, సేవాదృక్పథంతో, కష్టపడి పనిచేస్తున్న తమపై ఇలువంటి అరోపణలు తేవి, చేవ్రాత ప్రూరం, ప్రకటనలు పొందిన లోక్‌అదాలత్‌ను అప్రతిష్ట పాల్చేశారని విమర్శించి వత్రికా ప్రకటన చేశారు. అయితే మరొక అధికారి సంపాలో అంతా వినని నిముషంలో తన పేరు లేకుండా వార్త వచ్చేట్లు చూడమని కోరారు. పత్రికలు ఆసక్తికరమే వ్రాయి. సైకోర్టు దర్యాప్తు జరిగినంత మాత్రాన లోక్ అదాలత్ పనికి వచ్చే అవకాశమేమీ వుంటుందని అనుకోలేము.

జిల్లా వార్తలు

తేసేవ పనిలో తప్పు లేనప్పుడు ఎన్ని దర్యాప్తులు జరిగినా పట్టించుకోవల్సిన పరం లేదు కదా?

ఈ పరిణామాలకు మాజీమంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి భార్యుడని, ఎమ్మెల్యే శ్రీ నువ్వుల వెంకటరత్నం నాయుడి ఆరోపణ. తాను 40 ఏకరాల మెట్ట భూమికి తీరవజాస్తి రూపంలో అదనపు పరిహారం ఇవ్వమని కోరిన మాట మాత్రం వాస్తవమేనని ఆయన అంగీకరించి - అది మాగాణి భూమి కాబట్టే ఆ ప్రకారం అడిగానని తెప్పారు శ్రీ నాయుడు, ఈ 40 ఏకరాలు నాయుడిగారి స్వంత మనుషులని వీటికి అదనపు పరిహారం ఇస్తే ఆ ప్రకారం అందరికీ ఇవ్వవలసి వుంటుందని మాత్రమే తాము న్యాయమూర్తులకు నివేదించామని రామనారాయణ రెడ్డి తెప్పున్నారు.

మొత్తం మీద ఈవివాదం మరొకసారి కండ్లేరు మునక భూముల పరిహారాన్ని రచ్చకెక్కించింది. కేసుల పరిష్కారం సులభమని సైకోర్టు ఎటువంటి ఉత్తర్వు చేయనప్పటికీ, లోక్ అదాలత్ సభ్యులు మాత్రం సీరసపడిపోయారు.

రాపూరు ఆర్టీసి డిపోలో రీజినల్ ఛేర్మన్

నెల్లూరు, విక్రమ సింహపురి ఆర్.టి.సి రీజియన్ ఛేర్మన్‌గా నియమితుడైన శ్రీ పత్రా ప్రకాశరావు 9తేది రాపూరు డిపో సందర్శించారు. డిపోమేనేజర్ కార్యాలయం నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని, బస్ స్టేషన్‌కు స్థలసేకరణ పంట్య పెంచుతామని, పెంచంకోవలో బస్‌స్టేషన్ కడతామని తెప్పారు శ్రీ ప్రకాశరావు. డిపోమేనేజర్ శ్రీ జి సాగేంద్ర ప్రసాద్ అయన్ను స్వాగతించారు.

గురుపూజలు

కావలిలో గురుపూజా సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అయ్యవార్లను సత్కరించారు. శ్రీ పి.వి.వి.ప్ర శర్మ జె.వాగేశ్వరరావు, ఎ.మబ్బారావు, పి.రామ సుబ్బయ్య, ప్రభాకర రావు, శ్రీనివాసరావు, జ్ఞాన ప్రసూనాంబ, సైమావతి, కమలమ్మలను డి.ఇ.ఓ శ్రీ ఎన్.శ్రీరామమూర్తి శాలువలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీదుజంగ రాయశర్మ, జి.రామిరెడ్డి శ్రీ కె.వి. కోటిరంగం మాట్లాడారు.

× × × ×

కావలి జి.వ్రవ సైస్కూలు విద్యార్థుల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమ స్కూలులోని 42 మంది అయ్యవార్లకూ పూలమాలలు వేసి, స్టేలు పాత్రలు బహూకరించి గురుభక్తి చాటుకున్నారు.

× × × ×

వెంకటాచలంలో గురు పూజోత్సవాన్ని ముందలర్వక్షుడు శ్రీ కె.మీరయ్య అధ్యక్షించారు. యం.డి.ఓ శ్రీ అమరనాథ సింగ్, డిఇడి కాలేజి లెక్చరర్ శ్రీ వి. శ్రీనివాసులు, వెంక్వాత కాలేజి తెలుగు లెక్చరర్ శ్రీ చారుపంపారెడ్డి, సుదురవి శ్రీ బేల్వవల్లి వెంకట్యోగ్లు మాట్లాడారు. తర్వాత దుక్కిటి కళ్యాణం వాటకం ప్రదర్శించారు.

× × × ×

గుండ్లపాడు జూనియర్ కాలేజి

[illegible] శ్రీ రెడ్డిరెడ్డి [illegible] శ్రీ రెడ్డిరెడ్డి [illegible] [illegible] [illegible]

శివారెడ్డి పద్యాలు

పి.వి. ప్రధాని

మందిలేందో యూయమిందిలేందో గాని
రాత్రి పగలు ఒకటె రచ్చ రాష్ట్ర.
భయము లక్ష్మీబేని పాట్లు అంటే పి.వి
ఇండిపెండియన్సుకిరి నమూన!

ఏడిజాడ లోయ్ని ఆడింది ఆట్టైంది
పక్కలెల్ల యిండ్యపరక కూడ
మైందిరానురాను ఆడిగె వారుడులేదు
దిక్కుమొక్కులేదు కుక్కచావు!

రామరావు! నీవురా బొవెంక,
తామ్రమువృక్ష కింక తావు లేదు,
ఆంధ్రరాష్ట్రమందు, ఆమాటవేసంటె
యేవగింపు, కాదు యింపితమ్ము!

పిపిమాల్లో నీవు చిందులేస్తు వుంటె
అలిసియుస్తు వుంటె ఆట్టైజాని
గంతులేసివాళ్లే గట్ను బట్టినీవు
పాలిటిక్స్ లోన పారమోసి!

విశ్వనాథ సింగు

విశ్వనాథ సింగు విజ్ఞానమే మందు
పనికిరాద యిండ్యపాంకుల్లో
సోనియాగాంధి ఏమి చోర్యమ్ము ఆమాట
సిగ్గుచేటు ఎంత చిన్నతనము!

ఎల్లి పోనియ తాను తలదూర్చగాలేదు
ఇండ్యపాలనమునకు యిష్టపడదు.
నమ్మతిస్తె దేశ సౌభాగ్యమే పొర్తి?
పెరిగి పెరిగి ఆట్టె పెద్ద బొర్తి!

బుద్ధ భగవానుడు

పడుతు లేస్తూ వచ్చినద్దాడు పాస్వెను
సాగరంలో బుద్ధ భగవానుడు
ఆపదలుటకోసి ఆడుక్కుంటబోయ్యాడు
క్రింద మీదులైయ్యి వందమూరు!
సీసమివిస్తు తాను చేయిచేసుకున్నట్లు
ముందుకురికినట్లు అందెవార్త!
భయము బిల్లి బుద్ధభగవానుడాని విన్ను,
వద్ద బేర్చుయిక పగవబిల్లి.

కాకిబుట్ట

కాకిబుట్ట ! ఏకన్నీరు బెడుతావు
కాలమహిమ నీకు జైలుశిక్ష!
వల్లకాల్చుకుంటే పచ్చె ఆదాయమ్ము
యింతవరకె యిచ్చుడెవడు రిక్షా!

పైన జేరిదొరలు కానియ్యమంటారు
వినకపోతె మాట పనిషి మెంటు!
నయ్యిముందు, వెనుక గొయ్యి
ఏంజెయ్యాలె?
కర్మ పంచితమ్ము కాకి బుట్ట!

పినాకినీతీరం (2 పేజి కొరవ)

కష్పుడు మబ్బులు క్రమ్ముతూనే వున్నాయి. వాటన్నింటినీ పటా పంచలు చేసి, ముఖ్యమంత్రి అయిన నాటి ప్రజల వద్భావాన్ని పునరుద్ధరించు కొని, ఆవెలుగుతో ప్రకాశించడం జనార్దన రెడ్డి గారి చేతిలో వుంది. అందులో విజయుడు కావాలనే నా ఆకాంక్ష !

అందరూ అక్కడే మకాం !

" మనవాళ్ళందరూ ఇప్పుడు అక్కడే మకాం " నెల్లూరులో కనిపించడం లేదు" ; అన్నాడు అస్మదీయుడైన ఒక మాజీ, వ్యాఖ్యానంగా! పిచ్చిమాట, అందులో తప్పేముంది? బెల్లం వున్నదగ్గర చీమలు చేరినట్లు, రాజకీయ కార్య కలాపాలు ఎక్కడ వుంటాయో రాజకీయ నాదులు అక్కడ చేరుతుంటారు. కాంగ్రెస్ అధికారంలో వుంది; అసెంబ్లీ జరుగుతున్నది; మంత్రులు, అధికారులు అందరూ హైదరాబాద్‌లో వుంటారు. అందువల్ల పని లేకుండా కూర్చొని వుండే బదులు, హైదరాబాద్‌లో కాలక్షేపం చేస్తారు. ఇది క్రొత్తేమీ కాదు కదా!

మనవాళ్లు అక్కడ ఎక్కువకాలం గడపడాన్ని గూర్చిఎందుకు దురభిప్రాయ పడాలి? శాసన సభ్యులకు అసెంబ్లీతో పాటు నియోజకవర్గానికి సంబంధించి, అనుచర సహచర అభిమాన వర్గానికి సంబంధించి నిర్వర్తించ వలసిన బాధ్యతలు అనేకం వుంటాయి. శాసన సభ్యులుకాని నాయకులకు కూడా జిల్లాలో పార్టీని బలపరచే గురుతర బాధ్యతలు నెరవేర్చ వలసిన మొగమాటాలు ఎన్నో వుంటాయి. అదీకాక సలహా సంప్రదింపులకు సమయానికి అందుబాటులో వుండటం, పార్టీలోని రాజకీయ కార్యకలాపాలను గమనిస్తూ, ఎప్పటి కప్పుడు నివేదిస్తూ వుండటం, ఎవరిని ఏవిధంగా ఆకర్షించాలో సూచిస్తూ వుండటం; ఆయన వంటరి వాడు కాదు, తామంతా ఆయనకు అండ దండలుగా వున్నాము అనే అభిప్రాయాన్ని సందర్శనా ప్రేక్షకులకు కల్గించడం .... ఇటు వంటి పవిత్ర కర్తవ్యాలు ఎన్నో వారి భుజస్కంధాలపై వుంటాయి. స్వకార్యం ఏమైనా వుంటే స్వామికార్యంతోనే సామకరాలం చేసుకోవచ్చును అనుకోండి; అది ప్రధానం కాదు కదా!

అవకాశం వున్నప్పుడు చేసుకోగల్గిన వాడు సమర్థుడు; చేసుకోలేని వాడు చవ్చు దద్దమ్మ! పూరకే గొణుక్కుని ఏమి ప్రయోజనం?


డేగా ఇవ్వదగినవాడు

శాసన సభ్యంతో పాటు తనకూ హైదరాబాద్‌లో ఇంటి స్థలం మంజూరు చేయమని ముఖ్యమంత్రిని కోరుతున్నాడు. జి.ప్ర.ప చైర్మన్ శ్రీ డేగా నరసింహారెడ్డి. కీశే ఆర్.ఎల్. రెడ్డి గారు అంటుండే వారు - తాను లాండ్ లెస్, హోమ్‌లెస్ పూర్‌అని. డేగా వారి విజ్ఞాపనను కూడా ముఖ్యమంత్రి ఆదృష్టి నుంచే పరిశీలించ వచ్చు - నోరు తెరచి అడిగినాడు కాబట్టి ఒక ప్లాటు కేటాయించ వచ్చు.

ఈ మధ్య జనార్దన రెడ్డి మీద ధ్వజమెత్తడంలో, జిల్లా అంతా కలతిరిగి ఉపన్యాసాలు దంచడంలో, ధర్నాలు నైగారాలతో రోడ్లమీద కూర్చోవడంలో డేగా - యస్.సి. గార్లు విజృంభించారు. జిల్లా పార్టీ కన్వీనరు పదవి ఇవ్వారనే ఉత్సాహం చంద్రశేఖర్ రెడ్డిగారికి వుండ వచ్చు. మరి ఇంత కాలంగా ఆ పార్టీలో వుండి అంతగా చురుకైన పాత్ర వహించని నారసింహారెడ్డి విజృంభణకు కారణం?

వ్యక్తిగతమైన అసంతృప్తులు వుండవచ్చునేమో! అవన్నీకాక మళ్ళీ తెలుగుదేశం అధికారంలోకి వస్తుందనే అభిప్రాయం కల్గిస్తున్నారు. ఆ పార్టీ అగ్రనాయకులు. ఆపార్టీ ప్రభుత్వం చేపడితే జిల్లా మంత్రిత్వాన్ని మనసులో పెట్టుకుని పడుతున్న పోటాపోటీయా ఇది. ఇద్దరూ సామాన్యులు కాదు - ఒకరి చెవిలో ఒకరు దూరిపోయేవారు. పార్టీ కోసం ఎవరు ఎంతగా శ్రమ పడితే, జనార్దన రెడ్డిని - కాంగ్రెస్‌ను ఎవరు ఎక్కువగా తిడితే వారికి ఛాన్స్ వుంటుందని అనుకొని వుండవచ్చు. మనసులోని మర్మం మనకి ఎట్లా తెలుస్తుంది ?

ఒకవేళ అటువంటి అవకాశం వస్తే మూడవ వారెవరైనా కొట్టుక పోతారేమో చూడండి! ఏదైనా ఇక మూడేళ్ల తర్వాతి సంగతే కదా!



ఇప్పుడు నిర్మల 20 పైసలు పక్కాపొడి
అన్ని షాపులలో దొరుకుతుంది అడిగి తీసుకొనండి

సందేశాలు (2పేజి కొరవ)

నిశిత విశ్లేషణాలను ఉన్నతమైన ప్రమాణాలతో అందిస్తూ అరవయేళ్ల పాటు అంకితభావంతో, సేవానిరతితో ఎనలేని కృషిచేసిన ఎంతో ఘనమైన చరిత్రగల "జమీన్‌రైతు"కు తెలుగు వార పత్రికలలో ఎంతటి విశిష్టమైన స్థానం ఉందో సర్వవిదితమే. వైభవోపేతంగా జరుగనున్న వజ్రోత్సవం కన్నా, వందేళ్ల వేడుక మరింత ఘనంగా జరుపుకోవాలని ఆశిస్తూ నా హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

... జి.వి.జి.
మద్రాసు - 17

జాతీయ పత్రిక

చిరకాలం నుండి ఒక జాతీయ వారపత్రికగా గొప్ప పేరు పొందిన "జమీన్‌రైతు" వజ్రోత్సవం జరుపుకోవడం సంతోషదాయకం.

మా 'ఆశ్రమం ' తరఫున శుభాభివందనలు స్వీకరించ కోరిక. ఈ ఆశ్రమ స్థాపనలో దెబ్బై సంవత్సరాల క్రిందట సహకరించిన అలనాటి పెద్దలలో, శ్రీ నెల్లూరు వెంకట రామానాయుడు గారు ఒకరు.

మావిళ్లపల్లి చక్రవర్తి
కార్యదర్శి, పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమం ట్రస్టు
పల్లిపాడు

నిజాలను చాటిన పత్రిక

ప్రజల జీవన ప్రగతికి మీపత్రిక చేసినసేవ ఎంతో గొప్పది. ముఖ్యంగా మైపాడులో జరిగిన జంట హత్యల కేసులు నిజానిజాలను వెలికి తీసి లోకానికి చాటిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను.

మీ వజ్రోత్సవ వేడుకలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

మేనకూరు వీరరాఘవ రెడ్డి
బుచ్చిరెడ్డిపాళెం

మరిన్ని విజయాలు సాధించాలి!

జమీన్‌రైతు వజ్రోత్సవం విజయవంతం కావాలనీ, ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు జమీన్‌రైతు మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

... ఆర్. పొన్నుసామి
విజయవాడ

ధన్య చరిత!

ఒకనాడు రైతాంగపు గొంతుగా, ఆ తర్వాత నెల్లూరీయుల గుండెగా, నేడు నెల్లూరు జిల్లా వాసుల జీవనాడిగా సిద్ధినీ, ప్రసిద్ధినీ గన్న వారపత్రిక జమీన్‌రైతు వజ్రోత్సవం జరుపుకోవడం సింహపురీయు లందరికీ సంబరమే. ఆ సంబరానికి అంబరమంటే ఖ్యాతిని గలిగిస్తూ వజ్రోత్సవానికి విచ్చేశారు భారత రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్. ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన రెడ్డి, నెల్లూరీయులకీ గౌరవాన్ని కలిగించారు. ఆయనే ఈ వజ్రోత్సవాన్ని చిన్న పత్రికలకు ఘనసన్మానంగా జరిపిస్తున్నారు. భారత దేశ పత్రికాలోకపు చరిత్రలో జమీన్‌రైతు పేరును చిరస్థాయి గావించారు. జమీన్‌రైతు ధన్యచరిత అయింది.

... సత్యవేటి శ్రీకాంత్
నెల్లూరు

జనవాణి (3 పేజి కొరవ)

యమధర్మరాజా నివాసం. వెంటనే ఉత్తరం వైపుకు మారిస్తే బాగుంటుంది. అదీకాక యమ ధర్మరాజా రూపంలో ఎట్లా చాలు బస్సులున్నాయి. రోడ్లు వెడల్పు చేశారు. ప్రజలు రోడ్డు దాటేటప్పుడు మృత్యు వాతపడకుండా పోలీసు, మునిసిపల్ వారు సంయుక్తం గా చర్యలు చేపట్టాలి.

గునుపాటి వేణుగోపాల్
నెల్లూరు

కల్తీనూనె వ్యాపారుల్ని కఠినంగా శిక్షించాలి

నెల్లూరులో కల్తీ వ్యాపారం విచ్చల విడిగా కొనసాగుతోంది. ఆవనూనె, శనగనూనె, ఆముదం అన్నీ కల్తీ చేస్తున్నారు. అడిగేవారుడు లేడు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడు తున్నదుగాకోరు వ్యాపారుల్ని అధికారులు కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను.

ఒక వినియోగదారుడు

గ్రామ సింహాలు మొరుగుతున్నాయి!

జమీన్ రైతు నెల్లూరు ప్రజలందరూ ఎంతో ప్రీతిపాత్రంగా అభిమానంగా చదువుకునే పత్రిక. జమీన్ రైతు వజ్రోత్సవ వేడుకలు అనగానే మా స్వంత కార్యం అనుకున్నాము అందులో నూ రాష్ట్రపతి , గవర్నరు, ముఖ్యమంత్రి వంటి అత్యున్నత పదవులలో వున్నవారు ఈ వజ్రోత్సవానికి రావడం విని వారందరూ మా స్వంత ఇంటికి వచ్చిన ట్లుగానే భావించి , సంబరపడ్డాము.

అయితే ఈ వేడుక సమయంలో కొందరు కుశ్చు బుద్ధిలోనూ , స్వార్థ రాజకీయంలోనూ, చేసిన చేస్తున్న సంస్కారహీనమైన విమర్శలు వారి స్వల్పబుద్ధిని తెలియ జేస్తున్నాయి. గజరాజు మంద గమనంతో వెళ్తుంటే, గ్రామ సింహాలుమొరిగినట్లుగా వున్నాయి. ఈ విమర్శలు.

జమీన్‌రైతు పత్రిక శతజయంతి ఉత్సవాలు ఇంత కన్నా ఘనంగా జరుపుకుంటుందని, ఆ వేడుకలో మేమంతా పాల్గొనగలమని ఆశిస్తున్నాము.

- డేగపూడి సుందరరామరెడ్డి
హైదరాబాదు.

చేపల కాలేజి (2 పేజి కొరవ)

నిపుణలను సరఫరా చేయడమే కాదు. నిత్యం రైతులు ఎదుర్కొనే పలు సమస్యలను పరిష్కరించేందుకు కళాశాలను ఉపయోగ పెట్టుకోవచ్చు. ఆధునిక పద్ధతులపై ప్రయోగాలు నిర్వహించి, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం సరఫరా చేయవచ్చు. నెల్లూరు పరిశోధనా స్థానం వలె, ఈ విద్యా సంస్థను సైతం రైతుల మార్గదర్శకు రాలుగా తీర్చి దిద్దడం విశ్వవిద్యాలయం బాధ్యత.

ముఖ్యమంత్రి శ్రీ నేదురు మల్లి జనార్దనరెడ్డి కాలేజికి ఉదయం శంకుస్థాపించారు మంత్రి జానకిరాం, ఎమ్మెల్యేలు శ్రీ శేషారెడ్డి, శ్రీ జె.కె. రెడ్డి, విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సుబ్బారావు తదితరులు సభలో పాల్గొన్నారు.

తారలరేట్లు, తీరుమారవా?

హిందూస్థాన్ హోటో ఫిలిమ్స్ వారు మంచి ఫిలిమ్ రకము పెంచారు. ప్రైవేట్ బాక్సీవాళ్ళు అద్దెలు పెంచారు. [illegible] నిర్మాతలు [illegible] తెలియజేశా[illegible] [illegible] [illegible] చేతు [illegible] తారం [illegible] ఉంచలేరా? [illegible] రూపాయలు [illegible] నటిని " [illegible] లక్షరూపాయలు [illegible] షూటింగ్ [illegible] పాత్ర తనకు నచ్చలేదంటూ [illegible] నిర్మాత దగ్గర అడ్వాన్స్‌గా తీసుకున్న సొమ్మును వాపసు చేయకుండానే తప్పుకుంది. ఇలాంటి విషయాలగురించి నిర్మాతలు పట్టించుకోరేమి ?

నరసారెడ్డి ప్రైయిట్ చిత్రం

అక్టోబర్ నుంచి వెల్లూరీయుడు పి.ఎల్. నరసారెడ్డి ప్రారంభించే చిత్రంలో వెంకటేష్ హీరో. " పోలీస్ ఇన్ స్పెక్టరు , కెప్టెన్ ప్రభాకర్ " చిత్రాలకు ప్రతిభావంతంగా దర్శకత్వం వహించిన సెల్వమణి డైరెక్టరు; ఇళయరాజా సంగీత దర్శకుడు .

ఒక తార రాలేదు. ఇంకొక తార చుంబించింది.

ఆగస్టు 22 వ " గ్యాంగ్ లీడర్ " చిత్రం శతదినోత్సవాలు తిరుపతి, హైదరాబాద్, [illegible]. విజయవాడ కేంద్రాలలో జరిగాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన [illegible] కంపెనీ వారి ' యు.టి' [illegible] హీరో చిరంజీవితో పాటు

మద్రాసు సినిమావార్తలు

మరో 13 మంది ఆ కేంద్రాలకు వచ్చారు. కాని, ఏ ఒక్క కేంద్రంలోనూ విజయశాంతి హాజరుకాకపోవడం అశేష అభిమానులను ఆశ్చర్యంలో ముంచివేసింది. ఆ చిత్రం శతదినోత్సవ ప్రకటనంలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వనందుకు విజయశాంతి కినుక వహించిందని ఆమె సన్నిహితులంటే, " ఆరోగ్యం బాగోలేక ఆమె రాలేక పోయింది." అని చిరంజీవి కొన్ని కేంద్రాలలో చెప్పారట. త్వరలోనే కన్నడ హీరో అంబరీష్‌ను పెళ్ళాడబోయే సుమలత ఒక కేంద్రంలో అందరి సమక్షంలో చిరంజీవి ని చుంబించి, సంచలనం సృష్టించింది.

60 వసంతాల తెలుగు సినిమా

నవంబర్ 1 వ రాష్ట్రావతరణోత్సవం సందర్భాన విడుదలయ్యే పై గ్రంథం మల్లెమాల సుందరరామిరెడ్డి ప్రధాన సంపాదకుడుగా రూపు దిద్దుకుంటోంది. సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఇంటూరి వెంకటేశ్వరరావు వంటి నిష్ణాతులు ఈ విషయంలో సహకరిస్తున్నారు. దీనితో పాటు ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రెండున్నర గంటల కాలపరిమితి గల ఒక సంకలన చిత్రాన్ని ఎల్.వి. ప్రసాద్ నేతృత్వంలో తయారుచేయడానికి నిశ్చయించింది.

మణిరత్నం దర్శకత్వంలో అమితాబ్?

తనమిబుక్ చేసుకునే నిర్మాతలకు డైరెక్టర్‌గా మణిరత్నం పేరును సూచిస్తున్నాడట అమితాబ్ బచన్ . నిజమే మణిరత్నం. కె.విశ్వనాథ్, కె.బాలచందర్‌ల వంటి ప్రముఖుల దర్శకత్వంలో నటించాలని ఎవరికుండదు ? కాని మణిరత్నంది పరుగెత్తుతూ పాలు తాగే స్వభావం కాదు. ఆయన అన్న జి.వి. సుప్రసిద్ధ నిర్మాత, శ్రీమంతుడు. అందుకే " అమితాబ్‌కు తగ్గకథను నేను సిద్ధం చేయగలిగిన నాడు మీకు కబురు చేస్తాను." అని చెప్పి ఇద్దరు బొంబాయి నిర్మాతలను పంపించేశాడట. దటీస్ మణిరత్నం !



" మామగారు " లో వినోద్‌కుమార్, యమున

శ్రీదేవి పాడింది!

ఇంతవరకు ఎరువు గొంతులో పాడినట్లు అభినయించే శ్రీదేవి " క్షణం క్షణం " చిత్రంలో ఒకపాటను తనే పాడింది. అందుకోసం రెండురోజులపాటు రిహార్సల్స్‌కు హాజరైంది. సంగీత దర్శకుడు మరకతమణి . ఈ చిత్రానికి రాంగోపాల్‌వర్మ దర్శకుడు.

" అశ్వని" తమిళ చిత్రం

" అశ్వని" తమిళ చిత్రం తమిళనాడులో ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తోంది. తమిళ పాత్రికేయుల కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ షోకు నాయిక అశ్వనీ నాచప్ప కూడా హాజరైంది. ప్రదర్శన ముగిశాక చిన్న సభ ఏర్పాటు చేయబడింది. వక్తలు ఉపన్యసిస్తున్నదేమిటో అశ్వనికి అర్థం కావడంలేదు. అందుకని తన ప్రక్కన కూర్చున్న డైరెక్టర్ మౌళిని " వాళ్ళేం మాట్లాడుతున్నారు ?" అని పదే పదే అడగసాగింది. " తర్వాత చెప్తాను. ప్రస్తుతం అందరూ చప్పట్లు కొడుతూంటే నువ్వూ కొట్టు ." అన్నాడు మౌళి. ఒకరు ఉపన్యసిస్తున్నప్పుడు సభికుల కరతాళ ధ్వనులతో అశ్వని కూడా తన చేతులు కలిపితే, మౌళి నిర్ఘాంతపోతూ , "ఇప్పుడు నువ్వు చప్పట్లు కొట్టకూడదు. ఆ జర్నలిస్టు నీగురించి తెగ పొగిడేస్తున్నాడు. " అన్నాడు. అశ్వని తెల్లమొహం వేసింది ! రామోజీరావు చిత్రాలంటే తమిళనాడులోని మాస్‌లోనూ, క్లాస్‌లోనూ, క్రేజ్ ఉంది. విశిష్టమైన ఇతివృత్తాలను ఎన్నుకోవడమే అందుకు కారణం .

గ్రామీణ వాతావరణానికి ప్రతిబింబం

మామగారు

ఈ చిత్రం తాలూకు కథ మొదట మొదట ఒక కుటుంబ కథగా నడుస్తూ తర్వాత గ్రామీణ వాతావరణాన్ని జత చేసుకుంటుంది. ఇందులోకనుపరచిన కుటుంబం ఒక గ్రామ పంచాయితీ ప్రెసిడెంటుకు సంబంధించింది. కావటంతో , ఆ గ్రామానికి చెందిన బాగోగులు చూచే తీరులో యీకుటుంబం గ్రామవ్యవహారాల్లో మిళితం కావలసి వస్తుంది. అలాకావటంకూడా అవసరమనిపించింది. అలాజరగటం వల్ల గ్రామవ్యవహారాలు ఆకుటుంబంలో మరిని మార్పులు చేర్పులు సాధించాయి.

వి.శేఖర్ వ్రాసిన కథలో కొంత కొత్తదనం కనిపిస్తుంది. ముత్యాల సుబ్బయ్య దర్శకత్వం లో ఈ కథ మంచి మెరుగులు దిద్దుకుంది. దర్శకుడు ప్రతి అంశాన్నీ జాగ్రత్తగా పరిశీలించి చిత్రంలో ఆకర్షణీయంగా పొందుపరిచాడు. గ్రామాల్లోని సాంఘిక పరిస్థితులను, సామాజిక ప్రయోజనాన్ని సెంటిమెంటుతో కలగలుపుచేసి ఒక మంచి సందేశంగా చూపాడు దర్శకుడు. కుటుంబ పరంగా ఒక కుటుంబంలో వున్న కొన్నిదుష్ట శక్తులవల్ల ఆ కుటుంబం ఎదుర్కోవలసినచిక్కులు చీకాకులు , కుటుంబం సవ్యంగా సాగాలంటే కుటుంబ సభ్యులు అనుసరించ వలసిన బాధ్యతలు చక్కగా చూపి, చాలా కుటుంబాలకు కనువిప్పు కలిగించాడు. కథలోని పాత్రలన్నింటినీ బహుచక్కగా ఉపయోగించుకున్నాడు. ముఖ్యమైన పాత్రలైన హీరో, హీరోయిన్. విలన్‌లనుంచి సున్నితమైన శృంగారం, హాస్యం చక్కగా రాబట్టాడు. ఇక

ఫైటింగులు హత్యలు, చావులు ఇవన్నీ మామూలు విషయాలుగా కనబడుతాయి.

వి[illegible]ఫ్(వినోద్ కుమార్) ఒక గ్రామ ప[illegible]చాయితీ ప్రెసిడెంటుగా వుంటాడు. అతని కుటుంబంలో విజయ్ అక్కయ్య (అన్నపూర్ణ), ఆమె కూతురు రాణి (ఐశ్వర్య), అక్కయ్య కొడుకు రంగా, అక్కయ్య భర్త పోతురాజు (కోట శ్రీనివాస రావు), తల్లి

చిత్రసమీక్ష

గిద్దలూరుగోపాలరావు

కాంతమ్మ(నిర్మల) వుంటారు. వీరిలో విజయ్ అక్కతప్ప అందరూ స్వార్థపరులు. అక్కయ్య కూతురు రాణి చదువుకున్న అహంకారి. అక్కయ్య భర్త పోతురాజు , తిండిబోతు, తాగుబోతు,తిరుగుబోతు, సోమరిపోతు. రంగా గజదొంగ, తల్లి కాంతమ్మ శపనార్థలు పెట్టే ఈర్ష్యాలువు. ఈ దుష్టుల కారణంగా విజయ్ కుటుంబం ఆటుపోట్లకు, నానా అగచాట్లకు గురవుతూ వుంటుంది.

మరొక కుటుంబం సత్తెయ్యది. ఆకుటుంబంలో వున్న మరోవ్యక్తి ఆయన కూతురు లక్ష్మి. (యమున). సత్తెయ్య (దాసరినారాయణరావు) పేదవాడు. అమాయకుడు. నీతిమంతుడు. నిస్వార్థ జీవి. ఒక సన్నివేశంలో రౌడీలు సత్తెయ్యను చంపబోతారు. విజయ్ రౌడీలను చిత్తుచేసి సత్తెయ్యను రక్షిస్తాడు. దానితో విజయ్, సత్తెయ్య పరిచయం ఎక్కువవుతుంది. అక్కకూతురురాణిని పెళ్ళిచేసుకోవలసిన బాధ్యత విజయ్‌కువుంది. అయినా విజయ్ సత్తెయ్య కూతురు లక్ష్మిని పెళ్ళిచేసుకుంటాడు. విజయ్ కుటుంబంలోని రాక్షసగణంతో ఇబ్బందులు పడుతూ లక్ష్మి ఒక ప్రమాదంలో చనిపోతుంది విజయ్ రాణిని పెళ్ళిచేసుకుంటాడు. విజయ్‌ను సత్తెయ్యనుంచి విడగొట్టేందుకు, సత్తెయ్యమీద నీలాపనిందలు వేస్తారు. వాటిని విజయ్ నమ్మేట్టు చేస్తారు. నిందలు, అవమానాలు భరించలేక సత్తెయ్య ఆత్మహత్యచేసుకుంటాడు. నిజం తెలుసుకున్న విజయ్ చివరన పశ్చాత్తాప పడతాడు.

క్లైమాక్సు పేరున రకరకాల బీభత్సం సృష్టించి చిత్రాల ముగింపుచూపే ఈ రోజుల్లో, ఒకనీతి మంతుడి ప్రశాంతమైన మరణంతో ఈ చిత్రాన్ని ముగించటం బాగుంది. ఎలాంటి గందరగోళాలు సృష్టించకుండా సాగే నదీ ప్రవాహంలాగంభీరంగా వుంది. చిత్రం ముగింపు.

సత్తెయ్య గా దాసరినారాయణ రావు గొప్పగా నటించాడు. మిగతా నటీనటులు కూడా బాగా నటించారు.

మధు సంభాషణలు మెరుగుగావున్నాయి. సిరివెన్నెల, వెన్నెలకంట వ్రాసిన పాటల్లో "శ్రీరాముడల్లె శ్రీకృష్ణుడల్లె" అనే పాట కొంత బాగుంది.

శ్రద్ధాంజలి



మాయింటి వెలుగు

బద్దెపూడి రాజమ్మ

6-9-91 తేది శుక్రవారం స్వర్గస్తురాలైనది.
ఆమె ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తర క్రియలు

17-9-91 తేది మంగళవారం - నిలుపు
18-9-91 బుధవారం - ఎత్తురేవు.
దామర మడుగు గ్రామంలో మా స్వగృహమున జరుగును. బంధు మిత్రులు తెలియ గోరుతాము.

బద్దెపూడి చెంచురెడ్డి - భర్త
కుమార్తె - అల్లుడు
మేడా సులోచనమ్మ, వెంకటరమణారెడ్డి
రమేష్ - మనుమడు
సోదరులు
బొజ్జా పెంచలు రెడ్డి
బొజ్జా వెంకటరమణారెడ్డి, మధుసూదనరెడ్డి

నెల్లూరు వెలుగుబాట్లు
విలక్షణుడు

అమెరికా వెళ్ళిన ఐజీ గారి కుమారుడు

ముఖ్యమంత్రికి అంతరంగికుడు, ఇంటలిజెన్స్ విభాగం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు నెల్లూరీయుడు శ్రీ పి.ఆంజనేయరెడ్డి కుమారుడు కార్తికేయరెడ్డి ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్. చేయడానికి అమెరికా వెళ్ళాడు. కార్తికేయరెడ్డి మద్రాసు ఐఐటిలో రెండవ ర్యాంకుతో బి.టెక్ ఉత్తీర్ణుడయ్యాడు. తండ్రికి తగ్గ ప్రతిభ సముపార్జించుకున్న ఆ విద్యార్థికి మా శుభాకాంక్షలు.

డాక్టరు రామచంద్రరావుకు ఉత్తమ ఆచార్య సన్మానం



వి.ఆర్.కాలేజి చరిత్ర శాఖాధిపతి బహు గ్రంథ కర్త డాక్టరేటు పొందటమే గాక, పోస్ట్ డాక్టరేట్ రీసెర్చిలో నిమగ్నులై వున్న ప్రజ్ఞావంతుడు డాక్టరు సి.వి రామచంద్రరావు. ఈ సంవత్సరము డిగ్రీ కళాశాలలో ఉత్తమ ఆచార్యుడుగా రాష్ట్ర ప్రభుత్వ సన్మానాన్ని పొందారు. వి.ఆర్. కాలేజి ఉత్తమ అధ్యాపక పురస్కారము పొందిన మొదటి వ్యక్తి డాక్టరు రామచంద్రరావు.

డాక్టరు రామచంద్రరావు రెండు ఎం.ఏ డిగ్రీలు పొందారు ; పి.హెచ్.డి చేశారు; 1982-83లో సత్యసాయి విశ్వ విద్యాలయంలో చరిత్ర - భారతీయ సంస్కృతి రీడరుగా పనిచేశారు; భారతీయ, ఆంధ్ర చరిత్ర సంస్కృతుల మీద దాదాపు 20 గ్రంథాలు రాశారు; వ్యాసాలు అసంఖ్యాకము. ప్రస్తుతము అలియ రామరాజు - అతని కాలములో (1525-65) అనే విషయం మీద పోస్ట్ డాక్టరేట్ రిసెర్చి చేస్తున్నాడు.

రామచంద్రరావుకు , పురస్కారానికి అర్హుడు అయిన వ్యక్తిని సత్కరించిన ప్రభుత్వానికి మా అభినందనలు.

ఫుట్‌బాల్ విజయం

తిరుపతిలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో నెల్లూరు వి.ఆర్.కాలేజి రన్నర్స్ అప్‌గా గెల్చింది. ఫుట్‌బాల్ ఆట అనేది ఒకటుందని కూడా వి.ఆర్.కాలేజి మర్చిపోయి చాలా కాలమైంది. ఇన్నాళ్ళకు మన విద్యార్థులు కాలేజి ప్రతిష్ఠ నిలబెట్టడం మెచ్చుకోదగ్గ విషయమే.

గెలుపొందిన ఈ జట్టుకు శిక్షకుడు, మేనేజరు కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ శ్రీ జి. దయాకరరెడ్డి

సెలవు

1948 సెప్టెంబరు - 1991 సెప్టెంబరు - జమీన్‌రైతు సేవాభాగ్యంలో 43ఏళ్ళ గడచిపోయినాయి. వజ్రోత్సవం వరకు పూగులాడాలని కొనసాగేను. పత్రికా నిర్వహణకు సమర్థమైన ప్రత్యామ్నాయం లభించినది. జమీన్‌రైతులో నాకలానికి ఇక విశ్రాంతి ఇవ్వదలచు కున్నాను. ఇంత దీర్ఘకాలం ఆదరించిన అభిమానించిన పాఠకులకు వందనములు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

- శ్రీరామమూర్తి

డాక్టరేట్లు

వి.ఆర్.కాలేజి లెక్చరర్ శ్రీ గడ్డం విజయ కుమారరెడ్డి, జువాలజీలో డాక్టరేట్ పట్టా పొందారు. "గానిడైన్



హైడ్రోక్లోరైడ్ ఎఫెక్ట్ ఆన్ ఎనర్జి మెటాబాలిజం ఆఫ్ రాట్ స్కెలిటల్ మసిల్స్" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ ప్రదానం జరిగింది.

విజయకుమార్ రెడ్డి(27) నెల్లూరు యువకుడు రిటైర్డ్ డిప్యూటి తాసిల్దారు శ్రీ గడ్డం సదానందరెడ్డి కుమారుడు.

నెల్లూరుకే చెందిన మరొక యువకుడు శ్రీ టి.రవి ప్రసాదరావు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ స్వీకరించాడు. బోటని



విభాగంలో నిజామాబాద్ వృక్ష సంపద పై ఆయన చేసిన పరిశోధన ఈ పట్టా సంపాదించి పెట్టింది.

రవిప్రసాదరావు (28) కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోనే రీసర్చ్ అసోసియేట్‌గా పనిచేస్తున్నాడు. మెడికల్ రిప్రజెంటేటివ్‌గా వున్న శ్రీ టి.వి సుబ్బారావు కుమారుడు.

ఈ ఇద్దరు ప్రతిభా వంతులకు మా అభినందనలు.

క్షమించాలి!

పత్రిక ముద్రణలో వచ్చిన సాంకేతిక మార్పులకు ఇంకా అలవాటు పడనందు వల్ల ఈ వారం పత్రిక అసమగ్రంగా, తక్కువ పేజీలతో వెలువరించ వలసి వచ్చింది. పాఠకులు క్షమించాలి.

- సంపాదకుడు

నెల్లూరు బజారు

మొలగొలుకులు :

9672 పుట్టి 2600	
9674	2500/-రూ
ఐ.ఆర్. 20	2400/-
ఐ.ఆర్.64	2250/-
సున్నాలు	2200/-

సాహిత్యసభలు

(4 పేజి కొరవ)

జావగారునవ్వా పోలారు. నాగళ్ల గురుప్రసాదరావు గారు మాత్రం కేవలం భరతుని వ్యక్తిత్వ ఆవిష్కరణకే తన ప్రసంగం పరిమితం గావించారు.

భరతుడు ఎక్కువ కాలం అయోధ్యలో గాక మేనమామల వద్ద నందిగ్రామంలో గడిపినట్లు తెలియజేశారు గురుప్రసాదరావు గారు. దశరధుడే ముందు చూపుతో ఈ ఏర్పాటు చేసివాడు అన్నారు. రామాయణంలోని ముఖ్యులందరూ, గుహుడూ భరద్వాజుడూ అందరూ భరతుని అనుమానించారు. కానీ వారందరి అనుమానాలనూ పటాపంచలు చేస్తూ ప్రకాశించిన మహోన్నత వ్యక్తిత్వం భరతునిది. శ్రీ రామునికంటే గూడా భరతుడు ధర్మం విషయంలో నిష్ఠగలవాడు అని దశరథమహారాజా కీర్తించిన శ్లోకాన్ని ఉటంకించారు నాగళ్ల. సాక్షాత్తూ శ్రీ రామచంద్రుడే శృంగిబేరిపురం లో రాముడు లక్ష్మణుంతో " భరతోధర్మాత్మ " అన్న విషయాన్ని గుర్తుచేశారు. " భరతుడిలాంటి తమ్ములు ఉండరు అందరికి " అని శ్రీ రాముడు కీర్తించాడు. కరుణరసమయ కావ్యమైన రామాయణంలో రాముని జీవితమంతా దుఃఖమయం అని క్షేమేంద్రుడు తన రామాయణమంజరిలో అన్నాడు. ఆ రాముని కంటే ఎంతగానో క్రుంగినవాడు భరతుడు. అని తెలియజేశారు నాగళ్ల.

రామాయణం ఆదికావ్యం . ఆదిరాజ కుటుంబాల చరిత్ర.ఈ రామాయణంలోని ముగ్గురు అన్నదమ్ముల జంటను పరిశీలించారు గురుప్రసాదరావుగారు. అయోధ్యలో రామ, భరతులు; కిష్కింధలో వాలి సుగ్రీవులు; లంకలో రావణ, విభీషణులు - కారణాలు ఏవైనా , విభీషణుడూ , సుగ్రీవుడూ ఇద్దరూ తమసోదరుల మరణానికి కారకులు. భరతుడు శ్రీ రాముని భక్తితో హృదయపూర్వకంగా సేవించిన సోదరుడు. అడవులకు వెడలిన శ్రీ రాముడు భరతుని తలచుకున్నప్పుడు, తలిదండ్రుల విషయం దిగులు పడక్కర్లేదంటాడు.

రాముని వనవాసానికి కారణమైన తనతల్లి కైకేయను గూర్చి భరతుడు నిందా పూర్వకంగా పలికిన మాటలు, రాముని యెడల అతనికి గల ప్రేమను చాటుతాయి. బంధుప్రీతి, అంతకు మించి సోదరప్రీతి భరతుని జీవితలక్షణాలు అంటూ రామాయణంలోని అనేకానేక శ్లోకాలను సమయోచితంగా పఠించి వివరించారు. నాగలితో క్షేత్రాన్ని దున్నిన చందంగా , రసహృదయాలను తన మాటలనే నాగళ్లతో దుక్కిచేసిన వక్త నాగళ్ల గురుప్రసాదరావు. ఆయన ఉపన్యాసం కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి , వివరణాత్మంగా చేసినట్టే తోచింది. ఆయన ధోరణి లో సహేతుకత, హేతువాద దృక్పథం ప్రస్ఫుటంగా కనిపించాయి.

కొరవ పైవారము

అసమ్మతి

(మొదటిపేజి కొరవ)

ప్రయోజనం వుండదు; ముఖ్యమంత్రితో సన్నిహితంగా వుంటే - పనులూ జరుగుతాయి, ఇతర ప్రయోజనాలు నెరవేరుతాయి. రాజశేఖర్ రెడ్డి కలదెలుసుకునేటప్పటికి ఇంట్లో సోఫాలు పట్టకుండా కూచ్చుని వుండిన ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా జారి పోయారు. ఇప్పుడాయన పక్షంలో నికరంగా తేలిన వారు 22మంది మాత్రమే నని అంచనా. వీరు ప్రవాదులు పదవుల ఆశకు లోబడని వా ; అయినా మంత్రి శ్రీమాదాల జానకిరాం వారి నుంచి ఒకరిద్దరినైనా లాగడానికి టోకె వేస్తున్నాడు. మంత్రిపదవులిస్తే వస్తామని వారిలో కొందరు సూచించారట. అదిప్పట్లో సాధ్యమయ్యే పని కాదు. కార్పొరేషన్ ఆశ వీరిపై పనిచేయలేదు.

అసెంబ్లీ సమావేశాలు తర్వాత పదెనిమిది మందికి కొత్తగా మంత్రి త్వాలిచ్చే ప్రతిపాదన ముఖ్య మంత్రి పరిశీలనలో వుంది. ఈ విస్తరణతో అసమ్మతి పెనుభూతాన్ని సీసాలో పట్టి, బిరడా బిగించాలని ఆయన సంకల్పం.

అది జరగక పోయినా, ఇప్పటి కిప్పుడు రాజశేఖర్ రెడ్డి చేయగల అపకారం ఏదీ కన్పించడం లేదు. 22 మందితో ఆయన ఏదీ సాధించలేడు. ఆ ఆక్రోశంతోనే, అసెంబ్లీలో ప్రతిపక్షాలతో చేతులు కలిపి, నేరుగా ప్రభుత్వంపై దాడి చేయడానికి పథకాలు రచిస్తున్నాడు. ముఖ్యమంత్రి రాజీనామా డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రయత్నాలకు అధిష్ఠాన వర్గం ఆశీస్సు కలు లొరికే అవకాశం కన్పించడం లేదు.

Regd No. H.N.L. 18

ప్రజలలో వస్తున్న అప్రతిష్ఠను పోగొట్టుకోవడానికి జనార్దనరెడ్డి ఈ త్యాగం చేస్తే బంధుప్రీతికి పాల్పడినట్లు స్పష్టంగా రుజువైంది కాబట్టి, రాజీనామా చేయమని ప్రధానమంత్రి కోరినందు వల్లనే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నాడని రాజశేఖరరెడ్డి వర్గీయులు ప్రచారం చేస్తున్నారు.

సంపాదకీయం

సెప్టెంబరు నెల తిథులు

భాద్రపద శుద్ధ

తేది 14 శని షష్ఠి పగలు 1.55 వరకు
తేది 15 ఆది సప్తమి పగలు 3.10వరకు
తేది 16 సోమ అష్టమి పగలు 4.45 ..
తేది 17 మంగళ నవమి రాత్రి6.45 ..
తేది 18 బుధ దశమి .. 8.15 ..
తేది 19 గురు ఏకాదశి .. 10.50 ..
తేది 20 శుక్ర ద్వాదశి .. 12.20 ..

వ్యయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ.

మాతల్లి
వి. కమలా బాయి
ప్రథమ వర్ధంతి సందర్భంలో
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.
భగవాన్ - కుమారుడు
కుమార్తెలు
ఝూన్సి, శారదాబాయి.

NLR T - 145
వరి విత్తనము
మంచిది వున్నది.
సంప్రదించండి
దువ్వూరు చంద్రశేఖర రెడ్డి
కోవూరు.

మా వద్ద నాణ్యమైన,
నమ్మకమైన వరి విత్తనము
అమ్మకమునకు కలదు.
సంప్రదించండి.
బండ్ల సుందరరామయ్య
సౌత్‌మోపూరు
ములుమూడి బస్టాండ్
నుంచి బస్సులు కలవు

FOR SALE

DT - 14 Russian Tractor Engine in good condition altered for Rice Mill Useful for generators

Advt Box No. 270
Zamin Ryot
Nellore.

ప్రకటన
నెల్లూరు పర్మనెంటు ఫండు లిమిటెడ్ వారు 6-9-91 తేదిన జరిగిన వారి సర్వ సభ్యసమావేశములో 90-91 సంవత్సరములో ఫండుతో లాభాదేవి జరిపిన షేరు హోల్డర్లకు వారికి వున్న షేర్లకు ఒక రూపాయకు యాభై పైసలు డివిడెండు ఇచ్చునట్లు తీర్మానించారు.
బి.సత్యనారాయణమూర్తి
సెక్రెటరి.

Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore, OFFSET Printing at Nayagara Books Pvt, Ltd, Nellore.